


## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

**మంత్రి కోమటిరెడ్డి**

2వ పేజీలో..


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 11, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు




2 లో..

# తప్పని పదవి.. గండం

- ఖాళీ అయిన సొసైటీల్లో ఆసీనులైన ప్రత్యేక అధికారులు
- ఎట్టకేలకు వెలువడిన ఉత్తర్వులు..
- రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం..
- విపక్ష సొసైటీలను లక్ష్యంగా చేసుకున్నారన్న ఆరోపణలు
- అధికారుల పాలనపై న్యాయపోరాటాలకు సిద్ధమౌతున్న మాజీ చైర్మన్లు
- ఒత్తిళ్లకు తలొగ్గారన్న కొంత మంది అధికారులపై తీవ్ర విమర్శలు

**భువనగిరి- ప్రభాతవార్త**

అనేక నాటకీయ పరిణామాల నడుమ ఖాళీ అయిన సహకార సంఘాల్లో చైర్మన్ల కుర్చీల్లో అధికారులను కూర్చోబెట్టేలా ఉత్తర్వులు జారీ అయ్యాయి. గత ఫిబ్రవరి 14న సహకార సంఘాల పదవీ కాలం ముగిసినప్పటికీ మరోమారు ప్రభుత్వం పర్సన్ ఇంచార్జీ కమిటీలుగా పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వీరి పదవీకాలం ఆగస్టు 14న ముగియడంతో మరోసారి పర్సన్ ఇంచార్జీల కమిటీల పొడిగింపులో నూతన మార్గదర్శకాలను జారీ చేస్తూ నిబంధనలను విస్మరించిన సహకార సంఘాల చైర్మన్లకు పదవీ గండం తెచ్చేలా ఆదేశాలు జారీ అయ్యాయి. గత నెల రోజులుగా ఎన్నో నాటకీయ పరిణామలు కొనసాగినప్పటికీ డిఫాల్టర్ల ఆరోపణలు ఎదుర్కొంటూ ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 27 సహకార సంఘాల చైర్మన్ల పదవీ కాలాలు పర్సన్ ఇంచార్జీల కమిటీల పొడిగింపులో చోటు దక్కకుండా ప్రభుత్వం జలక్ ఇచ్చింది. ఇందులో యాదాద్రి జిల్లాలో నలుగురు,



2 లో..

# గవర్నర్ పర్యటనకు.. ఏర్పాట్లు పూర్తి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- 22 మందికి పీహెచ్ డీ, 57 మందికి గోల్డ్ మెడల్స్ ప్రదానం
- ఎంజీయూ వీసీ కాజా అల్తాఫ్ హుస్సేన్

**నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబరు 10 :** ఈనెల 15న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నల్గొండ లోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ నాల్గవ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. బుధవారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి రాష్ట్ర గవర్నర్ పాల్గొననున్న స్నాతకోత్సవ వేదికను పరిశీలించారు. అనంతరం ఆర్ట్స్ కాలేజీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన



2 లో..

# ఈకేవైసీ.. తప్పనిసరి

- కుటుంబ సభ్యులంతా ఈ కేవైసీ చేయించుకోవాలి
- ఈ నెల నుండి బియ్యం పంపిణీ
- జిల్లాలో కొత్తగా 32,731 రేషన్ కార్డులు

**ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)**

రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేసే ప్రక్రియ ప్రారంభించింది. మార్చి 30న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని హుజూర్నగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా జులై 14న తిరుమలగిరిలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. కొత్త రేషన్ కార్డులు పొందిన వారికి కూడా సెప్టెంబర్ నెల నుంచి రేషన్ బియ్యం అందజేస్తున్నారు. కొంతకాలంగా రేషన్ కార్డులు లేకపోవడంతో ఎంతోమంది పేదలు ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారు. రేషన్ బియ్యం అందజేయడంతో పాటు ప్రభుత్వ పథకాలు వర్తించేలా రాష్ట్ర ప్రభుత్వము కొత్త రేషన్ కార్డులు జారీ చేసింది. సూర్యాపేట జిల్లాలో 610 చౌక ధరల దుకాణాలు ఉన్నాయి. కొత్తగా 32,731 మంది రేషన్ కార్డులను తీసుకోవడం జరిగింది. ఇక కొత్త కార్డులకు ఇ కేవైసీ చేయించుకుంటేనే రేషన్ బియ్యం ఇస్తామని అధికారులు పేర్కొంటున్నారు. కార్డుల్లో ఉన్న కుటుంబ సభ్యులంతా ఈ కేవైసీ

## ఈ కేవైసీ తప్పనిసరి

**(మొదటి పేజీ తరువాయి..)**

చేయించుకోవాలని సూచిస్తున్నారు. అదేవిధంగా చౌక ధరల దుకాణాలకు వెళ్లి ఈ పాస్ యంత్రంలో బయోమెట్రిక్ వేలిముద్రలను అప్డేట్ చేయించుకోవాలి. లేని పక్షంలో బియ్యం ఇవ్వడం ఇబ్బంది కలుగుతుంది. ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలని రెండు సంవత్సరాల నుంచి ప్రభుత్వము సూచిస్తున్నప్పటికీ నిర్లక్ష్యం చేశారు. దీంతో అధికారులు ఈ కేవైసీ తప్పనిసరి అని పేర్కొంటున్నారు. కొత్తగా జిల్లాలో రేషన్ కార్డులు పొందిన వారికి సెప్టెంబర్ నెల రేషన్ కూడా కేటాయించారు. సూర్యాపేట జిల్లాలో మొత్తంగా 3,58,768 రేషన్ కార్డులు ఉన్నాయి. ఇప్పటివరకు 85!! మంది మాత్రమే ఈ కేవైసీ చేయించుకున్నట్లు మిగతావారు వెంటనే చేయించుకోవాలని లేనిపక్షంలో బియ్యం బంద్ చేస్తామని కేంద్ర ప్రభుత్వము ఇంతకుముందే పేర్కొంది. బినామీలు బియ్యం తీసుకోకుండా ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వము పకడ్బందీగా చర్యలు చేపట్టింది. ఆధార్ కార్డును ఈపాస్ యంత్రానికి అనుసంధానం చేయడంతో బినామీలు బియ్యం తీసుకునేందుకు వీలు లేకుండా పోయింది. ఈ క్రమంలోనే ఈ కేవైసీ నిబంధన అమలు చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు ఐదు మున్సిపాలిటీలు 486 గ్రామపంచాయతీలు ఉన్నాయి. తక్కువ ఆధార్ కేంద్రాలు ఉండడంతో రేషన్ కార్డు కలిగిన వారు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో 15 ఆధార్ కేంద్రాలు మాత్రమే ఉన్నాయి. మండలానికి ఒక ఆధార్ కేంద్రం ఉంటే ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. కొన్ని మండలాల ప్రజలు పక్క మండలాలకు వెళ్లి ఆధార్ కేంద్రంలో రేషన్ కార్డులను అప్డేట్ చేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇది ఇలా ఉండగా కొందరు ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకోకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

ఒకవేళ ఆధార్ కేంద్రాలకు వెళ్లి అప్డేట్ ప్రక్రియ పూర్తి చేయించుకున్నప్పటికీ ఈ కేవైసీ ప్రక్రియలో వేలిముద్రలు రావడం లేదు. ఆధార్ అప్డేట్ చేయించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనిపక్షంలో ఈ కేవైసీ పూర్తికాక రేషన్ బియ్యము పొందలేని పరిస్థితి నెలకొంటుంది. సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టినప్పటి నుండి రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకునే వారి సంఖ్య పెరిగింది. ఇప్పటికీ ఎంతోమంది దరఖాస్తులు చేసుకుంటున్నారు. కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ కావడంతో ప్రతి సోమవారము కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజావాణిలో సైతం ప్రజలు దరఖాస్తులు చేసుకుంటున్నారు. ప్రతి ప్రభుత్వ పథకానికి రేషన్ కార్డు అవసరం కావడంతో అర్హులంతా కార్డుల కోసం ఎగబడుతున్నారు.

# గవర్నర్ జిల్లా పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

**(మొదటి పేజీ తరువాయి..)**



సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ రాక సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారి బాధ్యతలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చెప్పారు. గవర్నర్ రాకను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా అధికారులతో ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఏర్పాట్లు, ఇతర అంశాలను అందులో పర్యవేక్షి చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.15 న ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను, మెడికల్ టీం, 108,104, ప్రత్యేక డాక్టర్ల బృందం ఏర్పాటు చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, అలాగే డయాస్ ఇతర ఏర్పాట్లు ఆర్ అండ్ బి అధికారులు చూడాలని , తాగునీరు, శానిటేషన్, ఫాగింగ్ వంటివి చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ రాక సందర్భంగా ముందు నుండే ఎం జి యూనివర్సిటీ లో పూర్తిస్థాయిలో భద్రత ఏర్పాటు చేస్తామని, తనిఖీలు ఉంటాయని, గుర్తింపు కార్డులు ఉన్నవారిని మాత్రమే ఆ రోజు లోపలికి అనుమతించడం జరుగుతుందని, గేటు వద్ద తనిఖీ కోసం యూనివర్సిటీ తరఫున నలుగురు బృందం సభ్యులు ఏర్పాటు చేయాలని వైస్ ఛాన్స్ లను కోరారు .రాష్ట్ర గవర్నర్ కార్యక్రమానికి హాజరయ్యే అందరి పేర్ల జాబితాను ముందే సమర్పించాలని ఆయన కోరారు.

అంతకు ముందు యూనివర్సిటీ వీసీ ఖాజా అల్తా హుస్సేన్ మాట్లాడుతూ ఈనెల 15 న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నాల్గవ స్నాతకోత్సవం లో భాగంగా ఉదయమే స్పెషల్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రాథమిక సమాచారం మేరకు ఉదయం 11 గంటలకు రాష్ట్ర గవర్నర్ వస్తారని, తర్వాత కాన్వకేషన్ లో పాల్గొంటారని, ఈ సందర్భంగా 22 మంది పిహెచ్ డి సాధించిన విద్యార్థులు, 57 మంది గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులకు మెడల్స్ ప్రధానం ఉంటుందని, అనంతరం గవర్నర్ ప్రసంగం ఉంటాయని, ఒంటిగంటకు కార్యక్రమాల అనంతరం గవర్నర్ తిరిగి వెళ్తారని, రాష్ట్ర గవర్నర్ కార్యక్రమాలను సవ్యంగా నిర్వహించేందుకు గాను యూనివర్సిటీలో సుమారు 12 కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎంజియూ రిజిస్ట్రార్ అల్వాల రవి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్, డీఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ మాతృనాయక్, ఎలక్ట్రిసిటీ డిఈ నదీం అహ్మద్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శివశంకర్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఆర్డిఓ అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మిషన్ భగీరథ అధికారులు, తదితరులు హాజరయ్యారు .

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్

# నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

**పనులు సమాంతరంగా జరిగేలా చూసుకుంటూ పనుల్లో వేగం పెంచాలి**

**రాష్ట్రంలోనే ఆదర్శంగా నల్గొండ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం ఉండాలి**

**మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి**

**నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబరు 10 :** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను బుధవారం రాష్ట్ర ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. పనుల పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 25 ఎకరాల్లో అధునాతన హంగులతో, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నామని మంత్రి అన్నారు. అందులో 1లక్ష 10వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అకడమిక్, అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్స్ నాలుగు బ్లాకులుగా నిర్మిస్తున్నామని అన్నారు. దీంతో పాటు స్టాఫ్ క్వార్టర్స్, డైనింగ్ హాల్, ఇతర నిర్మాణ పుట్టింగ్స్ పనులు సమాంతరంగా జరిగేలా చూసుకుంటూ పనుల్లో ఇంకా వేగం పెంచాలనీ నిర్మాణ సంస్థను ఆదేశించారు. ఎంతో మంది పేద విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి నాణ్యమైన విద్య అందించేందుకు ఈ రెసిడెన్షియల్ స్కూల్ దోహదపడనుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్మాణం జరగాలన్నారు. ఒకటో బ్లాక్ మొదటి స్లాబ్ అక్టోబర్ చివరి నాటికంటే ముందే పూర్తయ్యేలా పనిచేయాలని, రాష్ట్రంలోనే నల్గొండ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం ఆదర్శంగా ఉండాలన్నారు.

అందుకు అనుగుణంగా అధికారులు, వర్క్ ఏజెన్సీ మనసుపెట్టి పనిచేయాలని మంత్రి సూచించారు. 9 నెలల నిర్ణీత గడువులోగా నిర్మాణ పనులు పూర్తి చేయాలనీ మంత్రి స్పష్టం చేశారు.

# తప్పని పదవి గండం

**(మొదటి పేజీ తరువాయి..)**

నల్లగొండలో 19, సూర్యాపేట జిల్లాలో నలుగురు చొప్పున ఉన్నారు. పర్సన్ ఇంచార్జీల కమిటీ పొడిగింపులో చోటు దక్కని కొంత మంది చైర్మన్లు తమ కున్న రాజకీయ పలుకుబడిని ఉపయోగించి మంత్రులు, ఎమ్మెల్యేలతో ఒత్తిడి చేయించడంతో కొంత మందికి ఊరట లభించేలా అధికారుల నుంచి తిరిగి పదవుల్లో కొనసాగేలా అనుమతులు పొందినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ వాతావరణం సూర్యాపేట, నల్లగొండ జిల్లాలో చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో సహకార చట్టం నిబంధనలను విస్మరించారని ఆరోపణలు ఎదుర్కొంటూ పదవులను కోల్పోయిన చందుపట్ల, వలిగొండ, చౌటుప్పల్, జూలూరు సహకార కేంద్రాల్లో బుధవారం ప్రత్యేక అధికారులను నియమిస్తూ జిల్లా సహకార శాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. చందుపట్ల సహకార సంఘంలో పర్సన్ ఇంచార్జీగా డిప్యూటీ ఆడిటర్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్, వలిగొండ సొసైటికి ప్రత్యేక అధికారిగా యాదగిరిగుట్టలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి.శ్రీనివాస్, జూలూరు సొసైటికీ ప్రత్యేక అధికారిగా భువనగిరిలో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహించే వెంకటరెడ్డిని, చౌటుప్పల్ సొసైటికి ప్రత్యేక అధికారిగా రామన్నపేటలో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్న సురేష్‌ను నియమిస్తూ జిల్లా సహకార అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉండగా నల్లగొండ జిల్లాలో పర్సన్ ఇంచార్జీ కమిటీల్లో చోటు దక్కని 19 మంది చైర్మన్లల్లో సుమారుగా 9 మంది చైర్మన్లు రాజకీయ లాబియింగ్ చేసి తిరిగి పదవుల్లో కొనసాగేందుకు మార్గం సుగమం చేసుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. అదే సూర్యాపేట జిల్లాలో నలుగురు చైర్మన్లు పర్సన్ ఇంచార్జీ కమిటీ పదవుల్లో కొనసాగకుండా అవకాశం కోల్పోగా అందులో ఒక్కరు రాజకీయ లాబియింగ్ చేసి అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి తిరిగి పదవుల్లో కొనసాగేలా పరిస్థితిని చక్కదిద్దుకున్నట్లు తెలుస్తుంది. ఈ జిల్లాలో అధికారికంగా 13 సొసైటీల్లో ప్రత్యేక అధికారులుగా కొనసాగే అధికారుల పేర్లను పేర్కొంటూ నేడు ఉత్తర్వులు వెలువడే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీంతో విపక్ష పార్టీల నేతలు కొనసాగుతున్న పర్సన్ ఇంచార్జీ పదవి కమిటీల్లో పదవులు దక్కకుండా చక్రం తిప్పారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రాజకీయ వర్గాల్లో మరోసారి తీవ్ర దుమారం నెలకొంది. డిఫాల్టర్ అయిన సొసైటీల్లో బుధవారం సాయంత్రం ప్రత్యేక అధికారులు కొలువు తీరడంతో సదరు సంఘాల చైర్మన్లు జీర్ణించుకోలేకపోతున్నారు. వాస్తవంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని 21 సహకార సంఘాల్లో కొన్ని సొసైటీల చైర్మన్లు సహకార సంఘాల నిబంధనలను తుంగలో తొక్కడమే కాకుండా నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారన్న ఆరోపణలు, ఫిర్యాదుల నేపథ్యంలో నిష్పక్షపాతంగా విచారణ జరపాల్సిన అధికారులు సైతం రాజకీయ నేతల ఒత్తిలకు తలొగ్గి విచారణ నివేదికలను తప్పుడు గణాంకాలతో నివేదికలు చేరవేశారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. సహకార సంఘాలకు ఎన్నికైన పాలకవర్గ సభ్యులు ఎటువంటి కాంట్రాక్టు పనులు చేయవద్దని, సదరు పనుల అగ్రిమెంట్ తీర్మాణాలను పాలకవర్గ సభ్యుల సమావేశాల్లో చేసుకోవద్దన్న స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని చేపట్టి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని సాక్షాత్తు సహకార సంఘాల అధికారులు విచారణ నివేదికలో తేల్చినా పర్సన్ ఇంచార్జీల కమిటీల పొడిగింపులో చోటు దక్కడం పట్ల అధికారుల పనితీరుపై అనేక విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. ఇదే విషయంపై పదవులను కోల్పోయిన సహకార సంఘం చైర్మన్లు పూర్తి ఆధారాలతో రాష్ట్ర కో-ఆపరేటివ్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసేందుకు సమాయాత్తం అవుతుండటంతో క్షేత్ర స్థాయిలో వాస్తవ విచా రణ నివేదికలను పంపించకుండా ఉన్నతాధికారులకు తప్పుడు విచారణ నివేదికలను చేరవేసిన సహకారశాఖ సిబ్బందిలో రైళ్ల పరుగెత్తిన పనౌతుంది.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం : కలెక్టర్

**భువనగిరి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి తరతరాలకు ఆదర్శమని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంత రావు అన్నారు.బుధవార చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నిర్మూలన కోసం తెలంగాణ రైతాంగ పోరాటానికి మార్గదర్శకురాలిగా నిలిచిన చాకలి ఐలమ్మ సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాతగా, సామాజిక పరిణామానికి దారి చూపిన ధైర్యశాలిగా ఐలమ్మ చరిత్రలో నిలిచిపోయా రన్నారు. ఆమె ఆశయాలను సాకారం చేసేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, వెనుకబడిన తరగతుల జిల్లా అధికారి సాహితీ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి పాల్గొన్నారు.

# మొక్కలు నాటి సంరక్షించాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :





మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యత సైతం తీసుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ పరిధిలోని దశమి ల్యాబ్స్ రసాయన పరిశ్రమ ఆవరణలో బుధవారం నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని మొక్కలు నాటి, నీళ్లు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుతారని, కానీ సంరక్షణ లోపించడంతోనే అవి ఎండిపోతున్నాయన్నారు. నాటిన ప్రతి మొక్కను కాపాడేందుకు నిరంతరం నీరు అందించాలని, అవసరమైతే డ్రిప్ సౌకర్యం లేదా ట్యాంకర్ల ద్వారా నీరు పోయాలని సూచించారు. దశమి ల్యాబ్స్ పరిశ్రమ ఆవరణ బాగుందని, పర్యావరణ పరిరక్షణకు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మొక్కలు నాటడంతోపాటు ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికుల ఉద్యోగ భద్రతను దృష్టిలో ఉంచుకోవాలని, ప్రమాదాలు జరగకుండా తప్పనిసరిగా నియమ నిబంధ నలను పాటించాలని తెలిపారు. రసాయన పరిశ్రమల యజమాన్యాలు పర్యావరణ పరిరక్షణకుగాను తమకు అందుబాటులో ఉన్న భూములలో మియావాకి తరహాలో చిట్టడవుల పెంపకం చేపట్టి అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. నల్గొండ లాంటి ప్రాంతాలకు భవిష్యత్తులో ఇలాంటివి ఎంతో అవసరమవుతాయని, అందుకే ప్రతి ఒక్కరూ విస్తృతంగా మొక్కలు నాటాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి, జిల్లా పరిశ్రమల మేనేజర్ సతీష్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ వెంకన్న, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జానయ్య, తహసీల్దార్ కృష్ణ నాయక్, ఎంపీడీవో జయలక్ష్మి, దశమి ల్యాబ్స్ ప్రతినిధులు ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఘన సన్మానం

## హాజరైన మార్కెట్ చైర్ పర్సన్ గుత్తా మంజుల మాధవరెడ్డి

**కట్టంగూర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త,** కట్టంగూర్ మండల కేంద్రంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ సన్మాన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కట్టంగూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నకరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి గుత్తా మంజులమాధవరెడ్డి హాజరై ఉపాధ్యాయుల సేవలకు కృతజ్ఞతలు తెలుపుతూ సన్మాన గ్రహీతలను అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నకరేకల్ నియోజకవర్గంలో విద్యను అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని అభివృద్ధికి శాసనసభ్యులు వేముల వీరేశం నిరంతర కృషి చేస్తున్నారని, ప్రతి నెల సంబంధిత మండల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి విద్యాభివృద్ధికి తగిన చర్యలను చేపడుతున్నారని తెలిపారు.అమితమైన శ్రద్ధతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచేందుకు విశేషమైన చర్యలు చేపట్టడం జరిగిందని. ముఖ్యంగా, ఉన్నత పాఠశాలలో ఐఐటి శిక్షణ కార్యక్రమాన్ని శాసనసభ్యులు తమ స్వంత ఖర్చుతో నిర్వహించ బోతున్నట్టు తెలిపారు. దీని ద్వారా విద్యార్థులకు ఆధునిక శిక్షణను అందించడంతో పాటు, వారి విజ్ఞాన ప్రాప్తిని మరింతగా మెరుగు పర్చవచ్చునన్నారు. ఈ సంవత్సరం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు శాతంలో గణనీయమైన వృద్ధి జరిగిందని పాఠశాలలో



నమోదును పెంచిన ప్రధానోపాధ్యా యులను మండల విద్యాధికారిని కృషికి అభినందించారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి పేరుమళ్ళ జ్ఞాన ప్రకాశరావు, మండల విద్యాధికారి అంబటి అంజయ్య, ఏపీఓ రాములు, రామ్మోహన్ ఉపాధ్యాయ సంఘముల నాయకులతో కలిసి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని అలాగే అత్యధిక నమోదు సాధించిన ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వారి సిబ్బందిని పూల దండలతో శాలువాలతో ఘనంగా సత్కరించి మెమొంటోను సన్మాన పత్రములు అందజేశారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి మండల విద్యాధి కారి అంబటి అంజయ్య అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయ సంఘం ప్రతి నిధులు ఎన్. వెంకటరమణ, పి రాములు, ఎస్.పండరి, పి. శ్రీనివాసులు, సి అర్ పి రవి మండల వనరుల కేంద్రం ఎల్డిపి గోవర్ధన్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

పెద్ద అడిశర్లపల్లి, 10 సెప్టెంబర్ ప్రభాతవార్త:



అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లను పంపిణీ చేస్తామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం నాడు పిఏ పల్లి మండల కేంద్రంలో జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీలో ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖల అధికారులతో కలసి పర్యటించారు,ప్రజా సమస్యలు తెలుసుకోవడం, తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.గ్రామ ప్రజలకు నేరుగా కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని అక్కడిక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించారు అనంతరం ఇళ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పదేళ్ల లో పేదవారికి ఒక ఇళ్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలనలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, ఇందిరమ్మ ఇళ్లు దశలవారీగా మంజూరు చే స్తామన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో ఇప్పటివరకు 3500 ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇళ్లు మం జూరైన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పింఛన్లకు అర్హులైన వారికి ప్రభుత్వం కొత్త పింఛన్లను మంజూరు చేస్తుందని తెలిపారు. మండలంలోని లిఫ్ట్ పనులను త్వరలో పూర్తిచేయించి సాగునీటిని అందిస్తానని, రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు,వివిధ హోదాల్లో ఉన్న నాయకులు,మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ నాయకులు, గ్రామ ప్రజలు, అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

కట్టంగూర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త,

వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని కట్టంగూరు మండల కేంద్రంలో స్థానిక అండర్ పాస్ వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పూలమానులు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయ కులు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకు యాదగిరి . రెడ్డిపల్లి వీర స్వామి, చెరుకు నాగరాజు, కొండ్రాసి శంకర్, రెడ్డిపల్లి సైదులు, చెరుకు రామన్న., రెడ్డిపల్లి సైదులు, చెరుకు సైదులు. రెడ్డిపల్లి నాగరాజు. చెరుకు (కొమ్ము) నర్సింహా. చెరుకు రవి. సత్తయ్య నడిగోటి



వెంకన్న.చెరుకు వెంకన్న. రెడ్డిపల్లి నరసింహా.చెరుకు చిన యాదగిరి. చిక్కుల మహేష్. చెరుకు తిరుమలేష్.చెరుకు రమేష్.చెరుకు . నరేష్ సాయి రాము శ్రీను శివ మధు భరత్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

# సాయుధ పోరాటాన్ని నడిపింది ఎర్రజెండా

## సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నగేష్, శంకర



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని నడిపింది ఎర్రజెండా అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చిట్యాల (చాకలి) ఐలమ్మ వర్ధంతిని మండలంలోని ఉరుమడ్ల, తాళ్లవెల్లంల గ్రామాలలో బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడిన వారు భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటానికి ఐలమ్మ స్ఫూర్తినిచ్చిన వీరనారి అని గుర్తుచేశారు. ఆమె పోరాట తెగువ దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. గ్రామాల్లో దొరలు, పెత్తందార్లు, భూస్వాములు, రజాకార్ల దోపిడీ, దౌర్జన్యాలను ఐలమ్మ ధైర్యంగా ఎదుర్కొన్న తీరును ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు పామనగుళ్ళ అచ్చాలు, మండల నాయకులు ఐతరాజు నర్సింహా, నకిరేకంటి రాములు, పామనగుళ్ళ దశరథ, గోపాల్, వెంకులు, వివిధ పార్టీల నాయకులు పల్లపు బుద్ధుడు, కోనేటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తికి ప్రతీక చాకలి ఐలమ్మ

## రజక సంఘం నాయకుడు రుద్రారపు లక్ష్మణ్



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమర సాహసంతో పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీకగా నిలిచారని రజక సంఘం నాయకుడు రుద్రారపు లక్ష్మణ్ అన్నారు. సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఆసంఘం నాయకులతో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ భూమి, భుక్తి, నిరంకుశ పాలన నుంచి విముక్తి కోసం చరిత్ర సృష్టించిన ఐలమ్మ పోరాటపటిమ నేటికీ స్ఫూర్తిదాయకమన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన త్యాగం వెలకట్టలేనిదని, ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రజక సంఘం నాయకులు రుద్రారపు శంకరయ్య, లింగయ్య, బాలనర్సింహా, లింగస్వామి, భిక్షం, పరమేష్, మహేష్, చందు, నరేష్, ఉపేందర్, శివ, శ్రీను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ కు ఘన నివాళులు

**చిట్యాల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త** తెలంగాణ లో తొలి భూ పోరాటానికి నాంది పలికి, అణగారిన వర్గాల ఆత్మ గౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక గా నిలిచిన చాకలి ఐలమ్మ పోరాట పటిమను మరువలేమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిట్ట సరోజ, ఐతరాజు నర్సింహా,బొబ్బిలి సుధాకర్ రెడ్డి, శీలా రాజయ్య, గుడిసె లక్ష్మి నారాయణ, జిట్ట స్వామి, మాదరగోని వెంకన్న, ఐతరాజు యాదయ్య, అక్కెనపల్లి నాగయ్య, రుద్రారపు పెద్దులు, పాలమాకుల అర్జున్, బాతరాజు గోపాల్, నలపరాజు శేఖర్, రాములు, పార్వతమ్మ, సత్తెమ్మ, కెవిపియస్ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాబురావు, గాదె ఎల్లేష్, చిర్రబొయిన గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై మొండి వైఖరి చూపెడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**కోదాడ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**

రైతులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరి చూపెడుతున్నాయని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. బుధవారం బొల్లు ప్రసాద్ నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ దేశంలో 1040 మిలియన్ల హెక్టార్ల భూమికి 300 20 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమవుతాయని, వీటిని కేంద్ర పాలకులు ఉత్పత్తి చేయటానికి సంబంధిత చర్యలు తీసుకోకపోగా ఇతర దేశాల నుండి 70,80 దిగుమతి చేసుకొని రైతులకు అందించాలన్న ఆలోచన కొనసాగిస్తున్నారన్నారు.ఇది ఆచరణలో రైతులకు అవసరమైన ఎరువులు అందకపోగా యూరియా కొరత విపరీతంగా పెరిగిపోయిందన్నారు.సబ్సిడీలు కూడా ఎరువులపై ఇవ్వటానికి కేంద్ర పాలకుల సిద్ధంగా లేరు అని అన్నారు.ఉన్న సబ్సిడీలను కూడా ఎత్తివేశారన్నారు.దేశ వ్యవసాయం కు అవసరమైన ఎరువుల ఉత్పత్తికి నికరమైన చర్యలు భవిష్యత్తులో తీసుకోవడం ద్వారానే దేశ రైతాంగానికి అవసరమైన ఎరువులను సరఫరా చేయగలగటానికి నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు.ఈ సీజన్ లో కూడా యూరియా,నానో యూరియా ను అందుబాటులోకి తీసుకురావటానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నికరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు.ముందస్తు చూపుతో రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని బాగు చేసుకోగలిగి ఉత్పత్తి చేసుకోగలిగితే ఈ పరిస్థితి ఎదురయ్యేది కాదన్నారు, రాష్ట్ర



ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద చేస్తున్నటువంటి ఒత్తిడిని మరింత తీవ్రతరం చేసి కేంద్రం నుంచి రాబట్టుకోవాల్సిన పూర్తిస్థాయి కోటాను పొందటానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలను ఉధృతం చేయాలి అని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు.వ్యవసాయ అధికారులపై ప్రభుత్వ అధికారులపై ఎక్కడికక్కడ రైతులు అందరూ కలిసి ఒత్తిడి తీసుకురావడం ద్వారా యూరియాను పొందటానికి సిద్ధం కావాలని కూడా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కోరుతుందన్నారు.కౌలు రైతులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారికి పంట నష్టపరిహారం చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కకౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్, మాతంగి ప్రసాద్, కమతం కుటుంబరావు, కమతం సైదయ్య, ఎర్ర సురేష్, కొల్లు శ్రీనివాసరావు, కనకాల పూర్ణయ్య, బొమ్మకంటి లక్ష్మీనరసు, గోనెల నాగభూషణం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.




# ఐలమ్మ ఆశయాలు ఆదర్శం కావాలి

**నడిగూడెం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**



తెలంగాణ రైతంగా సాయుధాపోరాట యోధురాలు చాకలి ఐలమ్మ (చిట్యాల) 40వ వర్ధంతిసందర్భంగా బుధవారం నడిగూడెం మండల కేంద్రంతో పాటు బృందావనం గ్రామంలో కామ్రేడ్ ఐలమ్మ చిత్రపటానికి నాయకులు పూలమాలు వేసి నివాళులర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ వీర వనిత మట్టి మనిషి కామ్రేడ్ చాకలి ఐలమ్మ అని అన్నారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణ తెగువను ఎలుగెత్తి చాటిన వీర వరిత నీ భాంచన్ దొరఅన్న చేతులతో బంధుకులు పట్టించి బీమీరెడ్డి నరసింహారెడ్డి, కామ్రేడ్ మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలదేవిల తో కలిసి విసునూరు దొరలను గడీల నుండి పారదోలిన కామ్రేడ్ చిట్యాల చాకలి ఐలమ్మ నేటి యువత ఆదర్శంగా తీసుకొని రాబోయే రోజులలో ప్రజా విప్లవ పోరాటాల్లో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొరట్ల శ్రీనివాస్ మాజీ వైస్ ఎంపీపీ, బొడ్డు వెంకటనారాయణ, మల్లె వెంకన్న సిఐటియు మండల కన్వీనర్, శాఖా కార్యదర్శులు ముసుకు వీరస్వామి, బొడ్డు సత్యనారాయణ, రెంటాల శ్రీను, కాసాని వినోద్, కొండూరు శ్రీను, బొడ్డు ఎంకన్న, మనీ,మమత,వెంకట నరసమ్మ, దేవమ్మ, శ్రీను, రమణ, వీరబాబు, కాసాని వీరస్వామి, మల్లెపెల్లి ధనుంజయ్ తదితరులు నివాళులర్పించారు.

# రైతులకు తప్పని యూరియా కష్టాలు

**మునగాల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**



రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదు బుధవారం మండల కేంద్రంలోని మన గ్రోమోర్ కు పెద్ద ఎత్తున యూరియా దిగుమతి కావడంతో రైతులు బారులు తీరారు.మండలంలోని రైతులంతా యూరియా కోసం ఎగబడి ఎర్రటిఎండలో షాపు ముందు నుండి జాతీయ రహదారి పై క్యూలైన్ కట్టి బారులు తీరగా, స్థానిక పోలీసులు రంగ ప్రవేశం చేసి జాతీయ రహదారిపై ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా భారీ కేడ్లు అడ్డంపెట్టి, పోలీసుపహార మధ్య రైతుల తీవ్ర తోపులాటలు వాగ్వాదాలు నడుమ యూరియా సరఫరా చేశారు.ఎర్రటి ఎండలో రైతులు నిలువ నీడ లేక క్యూలైన్లో గంటల తరబడి వేచి ఉండి, తమకు రావాల్సిన కోటా ప్రకారం యూరియా బస్తాలు సాధించి తమ వెంట తీసుకెళ్లారు.ప్రతి రైతుకు యూరియా అందించేందుకు చర్యలు ఏవో రాజు మండలంలోని ప్రతి రైతుకు తనకు ఉన్న పంట విస్తీర్ణాన్ని బట్టి తనకు కావలసిన యూరియాను అందించేందుకు స్థానిక వ్యవసాయఅధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేస్తున్నారు.తమకు దిగుమతి అయిన యూరియాని సమపాలలో వెనువెంటనే స్థానిక రైతులకు, అందిస్తున్నామన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మన గ్రోమోర్ కి 1100 బస్తాల యూరియా వచ్చిందని ఉదయం నుంచి సాయంత్రం వరకు పూర్తిస్థాయిలో రైతులకు 1100 బస్తాల యూరియా మండలంలోని రైతుల్ని సమన్వయ పరిచి ప్రశాంత వాతావరణంలో ఘర్షణ లేకుండా పోలీసుల సహకారంతో సరఫరా చేశామన్నారు.

# ఏకాగ్రతతో చదవాలి

**నడిగూడెం, సెప్టెంబర్10, ప్రభాతవార్త:**



స్థానిక కొల్లు లక్ష్మీనరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ డి.విజయనాయక్ అధ్యక్షతన జాతీయసేవా పథకం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఇంపాక్ట్ ట్రైనర్ వీరవెల్లి శ్రీలత మాట్లాడుతూ విద్యార్థులకు సమయపాలన,చదువులపై ఏకాగ్రత,కెరీర్ గైడెన్స్,పరీక్షల పట్ల భయం,ఒత్తిడి తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఏకాగ్రతతో చదువుకున్నప్పుడే అంశాలపై అవగాహన కలుగుతుందన్నారు.విద్యార్థులు క్రమశిక్షణ పాటించాలని క్రమం తప్పకుండా తరగతులకు హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ షేక్.జాన్ పాషా,కర్నాటి శ్రీధర్.అధ్యాపకులు మహేష్, ఉపేందర్,తేజశ్రీ,శైలజ,మణి,సుజాత,కృష్ణ బోధనేతరసిబ్బంది పాల్గొన్నారు.

# సాంకేతికను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**కోదాడ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**




సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్థానిక సన ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్లు నవమన్ , కృష్ణారావులు పేర్కొన్నారు. బుధవారం కళాశాలలో జరిగిన ఓరియంటేషన్ డే కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు.కళాశాల స్థాయినించే విద్యార్థులు భవిష్యత్తు ప్రణాళికను నిర్దేశించుకోవాలని అన్నారు.ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని చదువులో రాణించాలని,సమయాన్ని వృధా చేసుకోకుండా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కళాశాలలో ఎటువంటి లాభా పేక్ష లేకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగ ప్రసాద్, హెచ్ ఓ డి నాగేందర్, వైస్ ప్రిన్సిపాల్ అష్మి,అధ్యాపకులు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సామర్థ్యాల పెంపుకు కృషి చేయాలి

**నడిగూడెం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**



నడిగూడెం మండలం లోని తెల్లబల్లి గ్రామంలో జెడ్పి హెచ్ఎస్ తెల్లబల్లి పాఠశాలలో ప్రాథమిక స్థాయి సమావేశాలు జరిగాయి.ఈ సమావేశానికి కాంప్లెక్స్ ప్రధానఉపాధ్యాయురాలు జి.పద్మావతి అధ్యక్షత వహించి పాఠశాలలోని అందరి విద్యార్థులకు చదవటం రాయటం ధారాళంగా చదవటం రావాలని ఎఫ్ఏ వన్ లో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి మండల విద్యాధికారి బాజా ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ ఈ శిక్షణలో డిజిటల్ లెర్నింగ్ గ్రంథాలయ ఆవశ్యకత విద్యార్థులచే ధారాళంగా చదివించటం చేయాలనితెలియజేశారు.కాంప్లెక్స్ సమావేశాల్లో తెలుసుకున్న అంశాలను విద్యార్థులకు తెలియజేయాలన్నారు.ఆర్పిలుగా వైవెంకన్న, సురేష్, వెంకటేశ్వర్లు,కోటయ్య,నరసయ్య వ్యవహరించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బుర్రి శ్రీనివాస్ ,శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్,పుల్లయ్య సూరమ్మ ప్రవీణ నాగమణి ఉపేందర్ ఏడుకొండలు సీఆర్పీలు నందిగామ రామారావ్ తదితరులు పాల్గొన్నారు.

# దొరలపై తిరుగుబాటు చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ

**కోదాడ సెప్టెంబర్10,ప్రభాతవార్త:**



తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ ను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు రజక సంఘం నాయకులు పేర్కొన్నారు.బుధవారం ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా పట్టణ రజకసంఘం ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఎదురుగా ఉన్న ఆమె విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు రజక సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ పాత్ర మరువలేనిదని, భూమికోసం, భుక్తి కోసం పేద,బడుగు బలహీన వర్గాల కోసం దొరలపై, పెతందార్లపై ఆమె రాజీలేని పోరాటం చేశారని ఆమె సేవలను కొనియాడారు. నేటి తరం ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం గౌరవ అధ్యక్షులు. సట్టు నాగేశ్వరరావు, పిల్లుట్ల కృష్ణయ్య,సట్టు ఎల్లయ్య, నాగేంద్ర, లింగయ్య, సింహాచలం,రాంబాబు,సతీష్, సురేష్, గోపాలకృష్ణ, వెంకన్న, వీరయ్య, కోటి తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధవనం సందర్శించిన పల్నాడు కలెక్టర్, ఎస్పీ

*నాగార్జునసాగర్, ప్రభాతవార్త సెప్టెంబర్,10:*



తెలంగాణ టూరిజం నాగార్జునసాగర్ లో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన బుద్ధవనాన్ని బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ కంచి శ్రీనివాస రావు సందర్శించారు. నాగార్జునసాగర్ సందర్శనలో భాగంగా నాగార్జునసాగర్ ప్రధాన డ్యాముని సందర్శించిన అనంతరం బుద్ధవనం చేరుకొని బుద్ధ చరితవనంలోని బుద్ధ పాదాల వద్ద పుష్పాంజలి ఘటించారు.. మహాస్థూపం లోని సమావేశ మందిరంలో బుద్ధవనం ప్రాజెక్టుకు సంబంధించిన వీడియోని వీక్షించారు. మహా స్థూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతిని వెలిగిం చారు.. వీరికి బుద్ధవనం ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర పంచశీల కండువాలతో సత్కరించి బుద్ధవనం విశేషాలను వివరించారు. బుద్ధవనం సందర్శన గొప్ప అద్భుతమైన అనుభూతిని అందించిందని అన్నారు. దమ్మ ఆశయాన్ని బుద్ధ వనంలో కనిపించేలా ఇక్కడి నిర్మాణాలు ఉన్నాయన్నారు. బుద్ధ వనంలోని మహాస్తూప నిర్మానం భారతీయ ఇంజనీర్ల నైపుణ్యానికి అద్దం పడుతుం దన్నారు. ప్రతి ఒక్కరూ బుద్ధవనాని జీవితంలో ఒక్కసారి అయినా సందర్శించాల్సి న ప్రదేశం అని అన్నారు. వీరితోపాటు ఆర్డీవో మురళీకృష్ణ, అగ్రికల్చరల్ జాయింట్ డైరెక్టర్ జగ్గారావు, టూరిజం గైడ్ సత్యనారాయణ ఉన్నారు.

## ప్రాదేశిక తుది ఓటరు జాబితా విడుదల

*త్రిపురారం. ప్రభాతవార్త:*



మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల తు ది ఫోటో ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలను బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కున్ రెడ్డి విజయకుమారి ఆధ్వర్యంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమీ షన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మండలంలోని 12 మండల పరిషత్, ఒక జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గానికి చెందిన ముసాయిదా ఫోటో ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల ను ఈనెల 6న విడుదల చేసి ఈనెల 8న గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలతో నిర్వహించిన సమావేశంలో అభ్యంతరల స్వీకరణ అనంతరం మండలంలోని 66 పోలింగ్ కేంద్రాలలో 36, 698 ఓటర్లకు సంబంధించిన తుది ఫోటో ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల ను ప్రదర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్, జూనియర్ అసిస్టెంట్లు మహేష్, సరిత, పంచాయతీ కార్యదర్శి జల్లా ఉపేందర్, కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

## ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలి

*హుజూర్ నగర్ రూరల్,సెప్టెంబర్ 10,ప్రభాత*

వాగ్రామాలలోని ప్రజా సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని లేని యడల ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం ,మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. బుధవారం మాచారం గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో రైతు వేదిక నుండి స్మశాన వాటిక వరకు రోడ్డు గుంటలు ,కంప చెట్ల తో నిండి ఉన్నాయని, దారి వెంట వెళ్ళటానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి సీసీ రోడ్డు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామాలలో డ్రైనేజీలు సరిగా లేక ఇండ్లలోకి నీళ్ల చేరి ఇళ్లల్లో ప్రజలు ఉండలేకపోతున్నారని అన్నారు . వెంటనే అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని,వృద్ధాప్య, వితంతు ,వికలాంగులకు పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేగడ రాములు ఆవుల సైదులు, చందాల బిక్షం, పొదిల్ల నరసింహారావు , సోమయ్య, శ్రీను, పుల్లయ్య ,లక్ష్మయ్య, సైదమ్మ ,నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని జ్యోతి

*హుజూర్ నగర్ రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవా*

లింగగిరి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు ఇందిరాల జ్యోతి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు అందుకున్నారు.తన అద్భుతమైన బోధన పద్ధతులు, విద్యార్థుల పై చూపిన అంకితభావం, చిత్తశుద్ధి కారణంగా ఈ సంవత్సరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డును కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ జ్యోతి మాట్లాడు తూ ఈ అవార్డు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ,తల్లిదండ్రుల సహకారానికి ప్రతిఫలంగా లభించిందన్నారు.

## భారతీయ స్టేట్ బ్యాంకు సేవలపై విస్తృత ప్రచారం



*త్రిపురారం. ప్రభాతవార్త:*

బ్యాంకింగ్ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా ఖాతాదారుల సేవ లక్ష్యంగా చేపట్టిన పలు కార్యక్రమాలపై కళాకారుల ఆధ్వర్యంలో బ్యాంకు అందిస్తున్న సేవలు పై విస్తృత ప్రచారం కల్పిస్తున్నట్లు త్రిపురారం ఎస్ బి ఐ మేనేజర్ తులసి శర్మ అన్నారు. బుధవారం స్థానిక రైతు వేదిక వద్ద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో బ్యాంకు అందిస్తున్న పలు సేవలు పట్ల ప్రదర్శించిన కళారూపాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకు సేవలు వ్యాపార దృక్పథంతో కాకుండా సామాజిక సేవ కోణంలో ఖాతాదారుల శ్రేయస్సు, భద్రత లక్ష్యంగా పలు వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే ఖాతాదారులకు వార్షిక ప్రీమియంతో వ్యక్తిగత ప్రమాద బీమా పథకం తో పాటు, కేంద్ర ప్రభుత్వ సౌజన్యంతో 20 రూపాయల వార్షిక ప్రీమియంతో 18 నుండి 70 ఏళ్ల వయసు ఉన్న ఖాతాదారులకు అందిస్తున్న ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన 2లక్షల ప్రమాద బీమా పథకం, రూ 436 వార్షిక ప్రీమియంతో 18 నుండి 50 ఏళ్ల వయసున్న ఖాతాదారులకు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా రూ 2లక్షల యోజన జీవిత బీమా, అటల్ పెన్షన్ యోజన క్రింద అతి తక్కువ పెట్టుబడితో వృద్ధాప్యంలో అధిక ప్రయోజనాలు కల్పించడం తదితర పథకాలను బ్యాంకు ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఖాతాదారులందరూ ఈ పథకాలలో వార్షిక ప్రీమియం చెల్లించి నిర్దేశ ప్రయోజనాలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది కే. నరేష్, రాచూరి అనిల్ తదితరులున్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ



*హాలియా ప్రభాత వార్త సెప్టెంబర్ 10:*

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని ఐలమ్మ రజక సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఎడారి నరేష్ అన్నారు. బుధవారం హాలియా మున్సిపాలిటీలోని బస్టాండ్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపం వద్ద ఐలమ్మ 40 వర్ధంతి కార్యక్రమాన్ని సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వట్టికోటి శ్రీను, పట్టణ అధ్యక్షులు జూపల్లి కృష్ణ, మండల యూత్ అధ్యక్షులు జూపల్లి కోటేష్, పట్టణ అధ్యక్షులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పొదిల శ్రీనివాస్, సురభి రాంబాబు , చేగొండి కృష్ణ ,జూపల్లి సతీష్, యూత్ అధ్యక్షులు, అనుముల మహేష్, లాండ్రీ షాప్ అసోసియేషన్ అధ్యక్షులు, అనుముల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## లాండ్రీ షాప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి

*హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 10:*



హాలియా పట్టణ లాండ్రీ షాప్ వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పట్టణ సంఘం అధ్యక్షులు రేబల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు అనుముల దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి దుండిగళ్ల శీను, కోశాధికారి అనుముల అనిల్ కుమార్, సంఘ సభ్యులు అనుముల శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాస్, టేక్ శ్రీనివాస్, అనుముల మహేష్, పగిళ్ల మధు, కంభంపాటి సైదులు, కంభంపాటి శ్రీనివాస్, అనుముల నరేష్, గోలి శంకర్, బొమ్మ పాల వెంకటేశ్వర్లు, పగిళ్ళ గౌరమ్మ, ఎడారి రాము తదితరులు పాల్గొన్నారు.




## అప్రమత్తతోనే రేబిస్ నియంత్రణ.

*త్రిపురారం. ప్రభాతవార్త:*



కుక్క కాటు వల్ల వ్యాపించే రె బీస్ వ్యాధి నియంత్రణకు అవగాహనతో కూడిన అప్రమత్తత అవసరమని దానితోనే వ్యాధి నియంత్రించవచ్చని అంజన పల్లి పశు పశు వైద్యులు డాక్టర్ సంకలమద్ది శశికళ అన్నారు. ప్రస్తుతం పద్దక శాఖ ఆధ్వర్యంలో రేబిస్ వ్యాధి నియంత్రణపై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని అంజనపల్లి, నీలాయి గూడెం పాఠశాలలోని విద్యార్థులకు వ్యాధి వ్యాప్తి నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీధి, పెంపుడు కుక్కలకు తరచూరేబిస్ నియంత్రణ టీకాలను వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, పంచాయతీ కార్యదర్శులు గంట పొంగు అవినాష్, ఆదాస్ శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

*త్రిపురారం. ప్రభాతవార్త:*



మానవులు క్షణికావేశంలో చేస్తున్న చిన్న తప్పులతో పోలీసుల కేసుకి వెళ్లి సమయం,డబ్బు వృదా చేసుకోకుండా అవగాహనతో వ్యవహరించి సమస్యలు పరిష్కరించుకోవాలని ఎస్ఐ కైగూ రి నరేష్ అన్నారు. జాతీయన్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 13న నిడమనూరు జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం నందు జరిగే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. న్యాయస్థాన పరిధిలో రాజీకి వీలున్న అన్ని కేసులను పరిష్కరించుకునే వీలుందని, న్యాయస్థానంలో వాదనలు సాక్షుల వాంగ్మూలాల అనంతరం నేరం రుజువైతే ఒక్కరే గెలుస్తా రని, అదే రాజీమార్గంలో సమస్యను పరిష్కరించుకుంటే ఇరువురు గెలుసా_ర్నారు. న్యాయస్థానంలో కేసుల సంఖ్యను తగ్గించేందుకు కక్షిదారులు పరస్పర అవగాహనతో లోక్ అదాలత్ లను వినియోగించు కోవాలన్నారు.

## దాతల సేవలు అభినందనీయం.

*త్రిపురారం. ప్రభాతవార్త :*



తనతో పాటు ఎందరికో విద్య నందించిన దేవాలయం లాంటి విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తు న్న మౌళిక సదుపాయాలతో పాటు తాము విద్యాభ్యాసం చేసినపాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఏదో చేయాలని సంకల్పంతో దాతలు పలు రకాలుగా ముందుకు వస్తున్నారు. అందులో భాగంగానే మండలంలోని నీలాయిగూడెం గ్రామంలో 1987 88 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు బుధవారం 40 మంది విద్యార్థినీ, విద్యార్థులకు బూట్లు, టై, బెల్టులు, ఆట దుస్తులను బహుకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్ మాట్లాడుతూ తమ కు చదువు నేర్పిన దేవాలయం లాంటిది పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ఇలాంటి సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదా, పిటి అండాలు, కిరణ్ కుమార్,బిట్టు వెంకటేశ్వర్లు, హిమబిందు, విజయ్ కుమార్తదితరులున్నారు. పూర్వ విద్యార్థి దాతృత్వం...మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు పూర్వ విద్యార్థి కామిరెడ్డి గోవర్ధన్ రెడ్డి (యూఎస్ మంచినీటి బోరును వేయించి తమ దాతృత్వం చాటుకున్నట్లు ఎంపీడీవో కున్ రెడ్డి విజయకుమారి తెలిపారు. ఈ సందర్భంగా దాతను ఆమె అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల పటిష్టతలు భాగంగా పాఠశాలలకు అవసరమైన మౌళి క వసతులు కల్పనకు దాతలు ముందుకు రావాలన్నారు.

# చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై పెట్టాలి

**చండూరు,10సెప్టెంబర్,(ప్రభాతవార్త):** తెలంగాణ తల్లి వీరనారి ,సాయధ రైతాంగ పోరాటయోధురాలు,సబ్బండవర్గాల మేల్కొల్పు గాత్రం చాకలి ఐలమ్మ స్పూర్తిని కొనసాగింపుగా,బుధవారం చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపంవద్ద చాకలి ఐలమ్మ సంఘం ఫౌండర్ చైర్మన్ నాగిళ్ల శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.భూమి భుక్తి వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాటంచేసిన వీరనారి చాకలి ఐలమ్మ త్యాగం మహోన్నతమైనది, ఈ దేశ భూ సంస్కరణలు తీసుకురావడంలో స్ఫూర్తిగా నిలిచినటువంటి ఐలమ్మ నేటికి, రేపటి,ముందు తరాలకు ఆదర్శప్రాయమని ఈ సందర్భంగా వారు అన్నారు.ట్యాంకుబండ్‌పై 100 అడుగుల చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి భూతరాజు దాశరథ ప్రారంభించగా కార్యక్రమానికి చండూరు డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్,నలపరాజు సతీష్,ఐతరాజు మల్లేష్,బూతురాజు పాండు, సంగెపు మల్లేష్,శ్రీశైలం,నిరంజన్, నరేష్,శేఖర్, కారింగు గిరి ,తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**కొండమల్లేపల్లి,10సెప్టెంబర్,(ప్రభాతవార్త):** తెలంగాణ సాయుధపోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలను కొండమల్లేపల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహంవద్ద రజక సహకారసంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వివిధ పార్టీలనాయకులు,కుల సంఘాల నేతలు,ఐలమ్మ అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ అని,హక్కులకోసం పోరాడేవారికి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు.ఐలమ్మ



చరిత్ర నేటితరం మహిళలకు దిక్సూచిఅని,ఆమెను గుర్తు చేసుకుని ,సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి,పిఏపల్లి మాజీ వైస్ ఎంపిపి అర్వపల్లి నరిత నర్సింహా,గిరిజన మండల అధ్యక్షుడు రామవత్ లాలునాయక్,మాజీ ఎంపిటిసి జగన్,మాల్ మార్కెట్ డైరెక్టర్ కె.వెంకటేష్,అందుగుల లింగయ్య,బిజెపి మండల అధ్యక్షుడు భూతరాజు భరత్ కుమార్,శాలివాహన సంఘం నాయకులు ఎరుకొండ రాము, వరికుప్పల శ్రీను,వస్కుల శ్రీను,రజకసంఘం అధ్యక్షుడు భూతరాజు సైదులు,గౌరవాధ్యక్షుడు భూతరాజు సత్తయ్యస్వామి,ఉపాధ్యక్షుడు భూతరాజు దాసు,ప్రధాన కార్యదర్శి భూతరాజు రాజు, భూతరాజు యాదయ్య, శ్రీను,సైదులు, ఆంజనేయులు,నరసింహా,అంజన్ కుమార్, నాగరాజు, సైదులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**కొండమల్లేపల్లి,10సెప్టెంబర్,(ప్రభాతవార్త):** తెలంగాణ సాయుధపోరాట యోధురాలు,వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలను కొండమల్లేపల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహంవద్ద రజక సహకారసంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వివిధ పార్టీలనాయకులు,కుల సంఘాల నేతలు,ఐలమ్మ అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ అని,హక్కులకోసం పోరాడేవారికి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు.ఐలమ్మ చరిత్ర నేటితరం మహిళలకు దిక్సూచిఅని,ఆమెను గుర్తు చేసుకుని ,సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి,పిఏపల్లి మాజీ వైస్ ఎంపిపి అర్వపల్లి నరిత నర్సింహా,గిరిజన మండల అధ్యక్షుడు రామవత్ లాలునాయక్,మాజీ ఎంపిటిసి జగన్,మాల్ మార్కెట్ డైరెక్టర్ కె.వెంకటేష్,అందుగుల లింగయ్య,బిజెపి మండల అధ్యక్షుడు భూతరాజు భరత్ కుమార్,శాలివాహన సంఘం నాయకులు ఎరుకొండ రాము, వరికుప్పల శ్రీను,వస్కుల శ్రీను,రజకసంఘం అధ్యక్షుడు భూతరాజు సైదులు,గౌరవాధ్యక్షుడు భూతరాజు సత్తయ్యస్వామి,ఉపాధ్యక్షుడు భూతరాజు దాసు,ప్రధాన కార్యదర్శి భూతరాజు రాజు, భూతరాజు యాదయ్య, శ్రీను,సైదులు, ఆంజనేయులు,నరసింహా,అంజన్ కుమార్, నాగరాజు, సైదులు,తదితరులు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఆర్ రోడ్డు మాకొద్దు...

**గట్టుప్పల్,10సెప్టెంబర్,(ప్రభాతవార్త):** మండల కేంద్రంలో త్రిబుల్‌ఆర్ రోడ్డు నిర్మాణానికి వ్యతిరేకంగా సిపిఎంపార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బండల శ్రీశైలం తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.గట్టుప్పల మండల తహసీల్దార్ కార్యాలయంముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నానిర్వహించి,తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిబుల్‌ఆర్ రోడ్డు నిర్మాణంతో రైతులు భారీగా తమభూములను కోల్పోతున్నారని,ఇది స్వీకరించలేనిదని స్పష్టం చేశారు.అలైన్‌మెంట్ రైతుల అభిప్రాయం లేకుండా రూపొందించడం జరిగిందని,ఇది సరికాదన్నారు. రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని,భూమికి భూమి లేదా,ఓపెన్ మార్కెట్ వాల్యూవేషన్ ఆధారంగా నాలుగింతలు పెంపు పరిహారం ఇవ్వాలని ,ఇతర జిల్లాల మాదిరిగా ఎకరానికి రూ.80నుండి కోటి వరకు నష్ట పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు.నష్ట పరిహారం అందించినతరువాతనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.లేనిఎడల సిపిఎంఆధ్వర్యంలో మరింత ఆందోళనలు చేపడతామని



హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ల నరసింహా,సిపిఎం నాయకులు కర్నాటి సుధాకర్,కర్నాటి వెంకటేశం,అచ్చిన శ్రీనివాస్,పగిళ్ల శ్రీనివాస్,వల్లూరి శ్రీశైలం, బిఆర్ఎస్ నాయకులు బాలం శ్రీను,ఐయితరాజు హనుమంతు ,సిపిఎం నాయకులు బండ లింగయ్య,పగిళ్ల నరసింహా, విశ్వనాథ చారి,పెద్దగాని నరసింహా,హనుమంతు,పగిళ్ల శంకర్, శాయిబాబా, శంకర్, హరి, నరేష్, చిన్న నరసింహా, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తులసిరామ్ జన్మదిన వేడుకలు

**కొండమల్లేపల్లి,10సెప్టెంబర్,(ప్రభాతవార్త):** దేవరకొండ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ యువజన విభాగం కొండమల్లేపల్లి మండలఅధ్యక్షుడు రమావత్ తులసిరామ్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమావత్ లక్ష్మిపతి,రమావత్ విజయ్,బొడ్డుపల్లి కృష్ణ,వడత్య



బాలు,నాని,బషీర్,హరినాయక్, తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**చండూరు రూరల్,10సెప్టెంబర్,(ప్రభాతవార్త):**



నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బిజెవైఎం రాష్ట్ర నాయకుడు పిన్నింటి నరేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ కల్పనలో పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన హామీలన్నీ అమలు కాలేదన్నారు.నిరుద్యోగుల కలలు నెరవేరలేదని,వారికి భరోసా కల్పించాలని అన్నారు. నిరుద్యోగులు ఉద్యోగాలు రావని ఆందోళనలో ఉన్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంమీద పూర్తిగా నమ్మకం పోయిందన్నారు.గ్రూప్ వన్ పరీక్ష విషయంలో ఆందోళన చేసిన విద్యార్థులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.లేకపోతే నిరుద్యోగుల పక్షాన బిజెపి అండగా ఉంటుందని అన్నారు.

## 7వ వార్షికోత్సవ నవరాత్రి ఉత్సవాలు



**చండూరు,10సెప్టెంబర్,(ప్రభాతవార్త):** చండూరు మున్సిపాలిటీ పరిధిలో శ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్ కార్యనిర్వాహకులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో 7వ వార్షికోత్సవ నవరాత్రి ఉత్సవాలు ఈ నెల 22 నుండి ప్రారంభం కానున్నాయి.ఈ సందర్భంగా బుధవారం భూమి పూజాకార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దోటి వెంకటేశంయాదవ్,నల్లగంటి మల్లేశం,మంచుకొండ సంజయ్,గండూరి జనార్ధన్,కల్లెట్ల మారయ్య,గ్రామ పెద్దలు, యువకులు,పాల్గొన్నారు.

## ఐలమ్మ 40 వర్ధంతి

**గట్టుప్పల్ ప్రభాతవార్త 10**



గట్టుప్పల్ మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ 40 వర్ధంతి వేడుకను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ల నరసింహ పాల్గొని ప్రాముఖ్యతను తెలిపారు.ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ల నరసింహ మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ పోరాటాన్ని గొప్ప స్ఫూర్తిగా వివరించారు.తెలంగాణ రైతాంగ విముక్తి కోసం, భూమి కోసం, భుక్తి కోసం జరిగిన పోరాటంలో, విసునూరు రామచంద్రారెడ్డి అరాచక పాలనకు వ్యతిరేకంగా ఐలమ్మ ముందుండి పోరాడి, తెలుగు దేశానికి వెలుగు ఇచ్చిన స్ఫూర్తిదాయక పోరాటయోధురాలని గుర్తుచేశారు.ఈ సందర్భంగా త్రిబుల్ ఆర్ పేరుతో రైతుల భూములను లాక్కోవాలని చూస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని మరింతగా పెంచి, రైతులకు న్యాయం కలుగుతూనే పోరాటం కొనసాగించాలని హోంకారంగా చెప్పారు.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పాల్గొన్న సిపిఎం నాయకులు!!కర్నాటి సుధాకర్!! అచ్చిని శ్రీనివాస్!!వల్లూరి శ్రీశైలం!!బండ లింగ!!కర్నాటి వెంకటేశం!!పెదగాని నరసింహ

# తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**చిట్యాల సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మండలంలోని అన్ని గ్రామాల వారీగా 2017 నుండి మరణించిన వారి వివరాలను తెప్పించుకొని అందులో నుండి కుటుంబ పెద్ద మగ లేదా ఆడ ఎవరు చనిపోయిన వారి వివరాలు సేకరించి సంబంధిత కుటుంబ సభ్యుల సహకారంతో మరణ ధ్రువీకరణ పత్రము ఆధార్ ఇతర ధ్రువపత్రాలను జత చేసి జాతీయ కుటుంబ ప్రయోజనం పథకం కింద లబ్ధి పొందేందుకు దరఖాస్తులను పంపించాలని తహసీల్దార్ కృష్ణా నాయక్ కు తెలిపారు. చనిపోయిన పెద్ద ఇంటి కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సాయం వస్తున్నందున ఎక్కువ మందికి సహాయం అందించేలా మండల అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వచ్చిన దరఖాస్తులు వచ్చినట్లు పరిశీలించి ఆన్లైన్ ద్వారా



పంపించాలని ఆర్డీవో అశోక్ రెడ్డి కి సూచించారు. అనంతరం పిఓపి కేసులు ఇతర భూములకు సంబంధించిన కేసులను పరిశీలించారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాన్ని సాధించాలి..

**జాయింట్ డైరెక్టర్ విజయలక్ష్మి** శ్రీ.





**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 10** మండలంలోని యల్లారెడ్డి గూడెం పాఠశాలలో ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశాలను రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ విజయ లక్ష్మీ, మరియు జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి. ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో ఉపాధ్యాయులకు ఎఫ్ ఎల్ ఎన్ ఒక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగినది. ప్రతి ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల శ్రద్ధ ఆసక్తి చూపించాలని విద్యార్థులు విషయ పరిజ్ఞానాల్లో మెరుగుపరచాలని. విద్యార్థులకు ధారాళంగా చదవడం, రాయడం ముఖ్యంగా నేర్పించాలని సూచించడం జరిగినది. అట్లాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డిగూడెం నందు స్కూల్ ఆవరణ ను పరిసరాల్ని చూసి చాలా చాలా సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాల లోని అందరు పదవ తరగతి విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించడానికి మెలుకువలు ఇవ్వడం జరిగింది. విజయలక్ష్మి శ్రీ. మాట్లాడుతూ ఈ సారి కూడా గత సంవత్సరం లాగా మంచి ఫలితాలు సాధించాలని కోరడం జరిగింది. తదుపరి విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేయడం చేశారు. మధ్యాహ్న భోజనాన్ని తను స్వయంగా పరిశీలించడం జరిగినది. మధ్యాహ్న భోజనం నిర్వాహకులకు నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందించాలని. తగిన సూచనలు,సలహాలు ఇవ్వడం ఇచ్చారు .డీఈవో బిక్షపతి.మాట్లాడుతూ నార్కట్ పల్లి మండలంలో ఈ పాఠశాల విద్యార్థి మండల ప్రథమ స్థానం సాధించడం గొప్ప విషయం అని, దానిని ఈ సారి కూడా నిలబెట్టుకోవాలని తెలియచేయడం జరిగింది.ఈ కార్య క్రమంలో మండల అధికారి కుకుట్ల నరసింహా మండల ఎం.ఎన్.ఓ యన్. వెంకటేశం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి. హిమజ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి.రాములు.మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు. తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఉన్న ఊరు కన్నతల్లిని గౌరవించాలి..

*నార్కట్పల్లి ప్రభాత వార్త సెప్టెంబర్ 10*

ప్రతి విద్యార్థి ఉన్న ఊరు కన్నతల్లిని మరువొద్దని మంచి చదువులు చదువుకొని ఉన్న ఊరికి కన్నతల్లికి మంచి పేరు గౌరవం తేవాలని శ్రీ వెంకటేశ్వర సేవా ట్రస్ట్ సోమనాథ శాస్త్రి అన్నారు. బుధవారం మండలంలోని అక్కనపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవ సందర్భంగా ఆయన పాల్గొని ఉపాధ్యాయులందరికీ ఘనంగా సన్మానించి మాట్లాడారు. తాను బ్యాంకు మేనేజర్ గా పనిచేస్తూ రిటైర్డ్ అయినంగా కొన్ని సేవా కార్యక్రమాలు ఎంచుకున్నానని ప్రతి ఒక్కరూ సైవాభావంతో నలుగురికి సేవ చేసే గుణం కలగాలని ఆయన అన్నారు. తన తండ్రి అయోధ్య రామయ్య. పేరు మీద 50 వేల రూపాయల్లో వెచ్చించి



స్టేజీని నిర్మింప చేశారు ఈరోజు స్టేజిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటేశం. రిటైర్డ్ లెక్చరర్ సీతారామరెడ్డి. రిటైర్డ్ ఉపాధ్యాయుడు జనార్దన్ రెడ్డి. శ్యామ నాదశాస్త్రి మరియు కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయానికి పుస్తకాలు అందజేత

**చిట్యాల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



స్థానిక గ్రంథాలయానికి సంగిశెట్టి విటల్ వజ్రమ్మల కుమారుడు రవి మాధవి దంపతులు అత్యంత ప్రతిభావంతులు ఏడు అలవాట్లు, గొప్ప ఆలోచనలు సృష్టించే అద్భుతాలు అనే పుస్తకాలను అందజేశారు. అమెరికాలో నివసిస్తూ గ్రామాన్ని మరవకుండా సహకారం చేస్తున్న రవిని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు సంధినేని అనిల్ కుమార్, లైన్మెన్ సిలివేరు లింగస్వామి, గంజి కృష్ణయ్య, తడక కృష్ణ, కేమా కృష్ణమూర్తి, కేమా కిషోర్, కుక్కడపు లక్ష్మి, కవిత, బొక్క మంజుల తదితరులు ఉన్నారు.

## కేజీబీవీ పాఠశాల ఎస్సీ హాస్టల్ ను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి

**జే .హరీష్ కుమార్....!!**

**ప్రభాతవార్త కేతేపల్లి సెప్టెంబర్ 10** ఈరోజు మండల ప్రత్యేక అధికారి జే.హరీష్ కుమార్ చెరుకుపల్లి కేజీబీవీ పాఠశాల కేతేపల్లి ఎస్సీ హాస్టల్ సందర్శించి విద్యార్థులకు మద్యాహ్న భోజనం కామన్ మెనూ ప్రకారం సక్రమంగా పెడుతున్నారా, లేదా అని తనిఖీ చేశారు. అనంతరం కేతేపల్లి పీహెచ్సీ సందర్శించి సీజనల్ వ్యాధులు రాకుండా ఫీవర్ సర్వే చేయాలని తగు సూచనలు సలహాలు ఇచ్చారూ. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి. శ్రీనివాసరావు, తహసీల్దార్ ఉమాదేవి, మెడికల్ ఆఫీసర్ అర్చన, ఏవో పురుషోత్తం, ఎంపీఓ నాగలక్ష్మి శ్రీ కేజీబీవీ ప్రిన్సిపాల్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ అశోక్ . తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.






## చాకలి ఐలమ్మకు పూలమాలవేసి నివాళులర్పించి మున్సిపల్ .చైర్మన్. రజిత. శ్రీనివాస్

**నకిరేకల్ .ప్రభాతవార్త. సెప్టెంబర్ 10**



నకిరేకల్ మున్సిపాలిటీలోబుధవారం రోజు ఇంధిరా గాంధీ సెంటర్లో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్పూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక.. ..చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ..మాజీ బీసీ కార్పోరేషన్ చైర్మన్ పూజార్ల శంభయ్య ..మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారుఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు యాసారపు లక్ష్మి శ్రీవెంకన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల రాఘవ రెడ్డి , లింగాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ పని సంస్కృతిని ప్రదర్శించిన రాష్ట్ర స్థాయి ఉత్తమ సాధక ఉపాధ్యాయులు



**ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 10** ఉదయపూర్ , రాజస్థాన్.సాంస్కృతిక వనరులు శిక్షణ కేంద్రం, ఉదయ్ పూర్ వేదికగా జరిగిన ప్రదర్శనలో ఈ రోజు తెలంగాణ ఉపాధ్యా యుల బృందం తెలంగాణ పని సంస్కృతి అనే నృత్య రూపకాన్ని ప్రదర్శించి జాతీయస్థాయిలో ప్రశంసలు అందుకున్నారు. 13 రాష్ట్రాల ఉపాధ్యాయులు పాల్గొని తమ రాష్ట్ర సంస్క ృతిని ప్రదర్శించారు. ఈ శిబిరంలో ఈరోజు14వ రోజు తెలంగాణ బృందం గ్రామీణ ప్రజల పని సంస్కృతి ఊరు మనదిరా బోనాలు, బతుకమ్మ, బంజారా నృత్యం, తెలంగాణ వనరులు తదితర ప్రదర్శనలు ఇవ్వడం జరిగింది. మన రాష్ట్ర ప్రదర్శనను సిసిఆర్టీ అధికారులు అభిషేక్ సర్కార్ , హితేష్ పనెరి అన్ని రాష్ట్రాల ప్రతినిధులు అభినందించారు. ఈ వర్క్ షాప్ ద్వారా ఉపాధ్యాయులు జాతీయ విద్యా విధానం 2020 లక్ష్యాలకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే శిక్షణను సాంస్కృతిక వారసత్వంలో కాపాడుటకు మరియు విలువలతో కూడిన విద్యను అందించుటకు సుశిక్షితులుగా శిక్షణ ఇవ్వడం జరిగింది. జాతీయ స్థాయి వర్క్షాప్కు తెలంగాణ రాష్ట్రం తరపున ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి కనుకుంట్ల నవీన్ రెడ్డి, వివిధ జిల్లాల నుండి మాదరి ఎల్లన్న, పి. రఘురాం, జి. వెంకటేష్, ఈశ్వరయ్య, వి. అంజని, జ్నయత్ కుమార్, ఎ. సౌజన్య, నిఖత్ ఫాతిమా, డి. రమేష్ లను ఎస్సిఇఆర్టి బెస్ట్ ప్రాక్టీసెస్ నుండి ఎంపిక చేసి పంపించనైనది.

## ఎల్ ఓ సి అందజేత...

**నార్కట్పల్లి ప్రభాత వార్త సెప్టెంబర్ 10** అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్స్ లో చికిత్స పొందుతున్న. నార్కెట్పల్లి మండలం ఎపి లింగోటం గ్రామానికి చెందిన శేక్ నన్నిబి. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి (ఎల్ ఓ సి ) ద్వారా మంజ్కూరెన 2 లక్షల, 50 వేల రూపాయల కాపీ ను నేడు కుటుంబ సభ్యులకు అందజేసిన గడ్డం పశుపతి చెరువుగట్టు మాజీ ధర్మకర్త, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు నాగరాజు, నియోజకవర్గ యువ నాయకుడు కొరివి శివరామ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బైరెడ్డి రాంగోపాల్ రెడ్డి, యువ నాయకులు తండ సైదులు, ఓరుగంటి శివకుమార్, మెడబోయిన కల్యాణ్, రాజేష్, బెల్లి మహేష్. తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమ నాయకుడు సురవరం





## సుధాకర్ రెడ్డి నేటితరానికి ఆదర్శప్రాయుడు .. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి .. జిల్లా కేంద్రంలో సురవరం విగ్రహం నెలకొల్పేందుకు కృషి.. మంత్రి కోమటిరెడ్డి

**నల్లగొండ, ప్రభాతవార్త సెప్టెంబరు 10 :** దేశ ప్రజల హక్కులు సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అనేక పోరాటాలు నిర్వహించిన ప్రజా ఉద్యమ నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి అని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి నల్లగొండ మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ దేవరకొండ రోడ్డులో గల జివిల్ గార్డెన్ లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట రెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎం ఎల్ సి నెల్లికంటి సత్యం లు కలసి.. సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. సురవరం సుధాకర్ రెడ్డి మరణానికి సంతాప సూచికంగా రెండు నిమిషాలు మోనం పాటించారు. ఈ సందర్భంగా చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశ నుంచి కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితులై నల్లగొండ పార్లమెంటు సభ్యులుగా రెండుసార్లు పనిచేయడం జరిగిందని తాము ఇద్దరం వేరువేరు పార్టీల నుండి పోటీ చేశాము కానీ ఏనాడు వ్యక్తిగత విమర్శ చేసుకోలేదని గుర్తు చేశారు. ఫ్లోరైడ్ ప్రాంతమైన నల్లగొండ జిల్లాలకు సాగు తగునీరు సాధించేందుకు కమ్యూనిస్టులు చేసిన పోరాటంలో తాను ఎప్పుడు సంఘీభావం తెలపడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని అట్టి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కృషి చేస్తా మన్నారు. ..

### నల్లగొండ లో సురవరం విగ్రహం నెలకొల్పేందుకు కృషి : మంత్రి కోమటిరెడ్డి

దేశంలో కార్మికుల, కర్షకుల సమస్యల పరిష్కారం కోసం పార్లమెంట్లో తన తన గళాన్ని విప్పిన గొప్ప కమ్యూనిస్టు మేధావి సురవరం సుధాకర్ రెడ్డి అని తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. కామ్రేడ్ అంటే వంద మందితో సమానమని ఒక్కడు ఉన్నా ఎర్రజెండాతో అన్యాయాన్ని ప్రశ్నిస్తారని గుర్తు చేశారు. కమ్యూనిస్టులు అంటే తనకు ఎంతో గౌరవం అని వారు చేసే పోరాటం.. ఆరాటం ఎప్పటికీ పదవుల కోసం కాదని పేద ప్రజల కోసమేనని పేర్కొన్నారు. బతికున్నంత కాలం ప్రజల కోసమే పనిచేసే చనిపోయిన తర్వాత కూడా వైద్య విద్యార్థుల కోసం తన బాడీని ఇవ్వాలని కోరుకున్న గొప్ప నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి నలగొండ జిల్లా చేసిన సేవలను గుర్తిస్తూ జిల్లా కేంద్రంలో ఆయన విగ్రహం నెలకొల్పడంతో పాటు ఓ మంచి కార్యక్రమానికి పేరు పెట్టేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా జీవితంలో ఎన్నో ఉద్యమాలకు నేతృత్వం వహించి చారిత్రిక ఉద్యమ విజయాలను చవిచూసిన సురవరం సుధాకర్ రెడ్డి ప్రజా ఉద్యమ దిక్సూచి అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. విద్యార్థి దశ నుంచే ధిక్కార స్వరంతో తన ప్రస్థానాన్ని ప్రారంభించిన సురవరం అంచ లంచెలుగా ఎదిగి కమ్యూనిస్టు పార్టీలో అత్యున్నత స్థాయికి చేరారని ఆయన జీవితం ఎందరికో ఆదర్శమని ఆయన స్పూర్తి భవి ష్యత్తు ఉద్యమానికి ప్రేరణ అని ఆయన తెలిపారు. సురవరం సుధాకర్ రెడ్డి నిరంతర అధ్యయనశీలి అని అన్నారు.తన వాదన పటిమతో ఎన్నో సమస్యలకు పరి ష్కారం చూపారన్నారు. కమ్యూనిస్టులు మర ణించి సైతం ప్రజల మదిలో జీవిస్తారని సుధాకర్ రెడ్డి అదే కొవకు చెందిన వారన్నారు. పేద ప్రజల హక్కుల కోసం జీవితాంతం ప్రశ్నించే గొంతుక సురవరం సుధాకర్ రెడ్డి మరణం అన్ని వర్గాల ప్రజలకు తీరంలోటని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాట కుటుంబం నుంచి వచ్చిన సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి యువజన కమ్యూనిస్టు ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు నల్లగొండ జిల్లాలో సాగు తాగునీరు కోసం పాదయాత్ర నిర్వహించి ప్రభుత్వాన్ని నిలదీసిన ఉద్యమ నాయకుడని కొనియాడారు. ప్రశ్నించడం కమ్యూనిస్టుల ద్వారా నేర్చుకోవాలని నల్లగొండ పార్లమెంట్ సభ్యులుగా సురవరం సుధాకర్ రెడ్డి జిల్లా సమస్యలపై పార్లమెంట్ లో ప్రభుత్వాలకు ప్రశ్నల వర్షం కురిపించిన గొప్ప మేధావి అని డిసిసి అధ్యక్షులు ఎంఎల్సీ శంకర్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో పోరాటంలో సిపిఐ కీలకపాత్ర పోషించిందని కమ్యూనిస్టుల డిమాండ్ ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి, ఉజ్జిని రత్నాకర్ రావు, పల్ల వెంకట్ రెడ్డి, సిపిఎం రాష్ట్ర నాయకులు జూలకంటి రంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య, జిల్లా సహాయ కార్యదర్శిలు పల్లా దేవేందర్ రెడ్డి, లోడింగ్ శ్రవణ్ కుమార్, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే. శ్రీనివాస్, పల్లె నరసింహ, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉజ్జిని యాదగిరి రావు, పబ్బు వీరస్వామి, గురిజ రామచంద్రం, బంటు వెంకటేశ్వర్లు బోల్గురి నరసింహ, తిర్పారి వెంకటేశ్వర్లు, ఆర్. అంజ చారి, తూము బుచ్చి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## నీలగిరిలో దంచి కొట్టిన వాన

### మధ్యాహ్నం వరకు ఎండ, సాయంత్రం వర్షం

**నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 10 :** పట్టణంలో మధ్యాహ్నం వరకు ఉగ్రరూపం దాల్చిన ఎండ ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. చిటపట చినుకులుగా మొదలైన వాన, క్షణాల్లోనే భారీ వర్షాన్ని తలదన్నేలా కురిసింది. గంటకు పైగానే పట్టణంలో వర్షం కురవడంతో పట్టణం అంతా జలమయమైంది. ఈ అకాల వర్షంతో ఎండ తీవ్రతకు ఉపశమనం లభించిందని ప్రజలు ఆనందం వ్యక్త పరుస్తున్నారు. రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని పలు కాలనీలలో రోడ్లు, జలమయం అయ్యాయి.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బలోపేతానికి కృషి

### నాబార్డ్ సీజీఎం ఉదయభాస్కర్



**సెప్టెంబర్ 10 ప్రభాతవార్త తిప్పర్తి** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బలోపేతానికి కృషి చేస్తానని నాబార్డు సీజీఎం ఉదయభాస్కర్ అన్నారు బుధవారం తిప్పర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని యొక్క పనితీరును ఆయన పరిశీలించారు అదేవిధంగా మండలంలోని పజ్జూర్ గ్రామంలో 750 మీటర్ల నిర్మించబడిన గోదామును పరిశీలించారు. గత ఐదు సంవత్సరాల నుండి లాభాల బాటలో నడుస్తూ 2024. 25 నాటికి 3.52 కోట్ల లాభంతో నడుస్తున్నదని నాబార్డ్ సీజీఎం కు వివరించడంతో పిఏసిఎస్ సిబ్బందిని ప్రశంసించారు . డిసిసిబి డైరెక్టర్గా పిఏసిఎస్ చైర్మన్ గా గత 13 సంవత్సరాలుగా ఉండి ధాన్యం కొనుగోళ్లలో అధిక శ్రద్ధ చూపించడం వల్లన ఎక్కువ కమిషన్ వచ్చిందని పాశం సంపత్ రెడ్డి నాబార్డ్ నాబార్డ్ సీజీఎంకు తెలపడంతో అభి నందించారు సహకార సంఘానికి ముందు వరుసలో ఉండాలని తన వంతు వంతు సహకారం ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో రవితేజ. దీపిక. సీఈవో బిక్షమయ్య. అవినాష్ రెడ్డి పాల్గొన్నారు

## వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబరు 10 :** భూమికోసం వెట్టిచాకిరి, విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో గల క్యాంపు కార్యాలయం( ఇందిరా భవన్)లో ఐలమ్మ చిత్రపటానికి, దేవరకొండ రోడ్ లో ఉన్న లో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటాలను ఈ సందర్భంగా మంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అల్లి సుభాష్ యాదవ్, ఇబ్రహీం, శ్రీనివాస్ రెడ్డి, వంగాల అనిల్ రెడ్డి, ప్రతీక్ ఫౌండేషన్ సీఈవో ఎంవి. గోనారెడ్డి, రజక సంఘం భువన నిర్మాణ కమిటీ అధ్యక్షులు అంజయ్య, సట్టు శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర

### ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం
### సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డిని ఘనంగా సన్మానించిన దేవరకొండ అదనపు ఎస్పి మోనిక

పెద్ద అడిశర్లపల్లి,10 సెప్టెంబర్ ప్రభాతవార్త: నేరాల నియంత్రణ, కేసులు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, అదనపు ఎస్పి మోనిక అన్నారు.బుధవారం నాడు పిఏపల్లి మండలం కేంద్రంలో గుడిపల్లి ఎస్సై డి. నరసింహులు ఆధ్వర్యంలో సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి 2లక్షల ఆర్థిక సహకారంతో గ్రామంలోని వాణిజ్య సముదాయాలోని రోడ్డు వెంబడి 23 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రిచ వచ్చున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని, గ్రామాల్లో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం దేవరకొండ అదనపు ఎస్పి మోనిక మాట్లాడుతూ యువత అసాంఘీక కార్యాకలాపాలకు దూరంగా ఉండాలని, గంజాయికి అలవాటు పడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అన్నారు. వారిని సక్రమమైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. మహిళలకు, బాలికలకు ఏమైనా ఇబ్బందులు తలేత్తితే డయల్ 100, షీటీమ్‌కు సంప్రదించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. మండల కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించిన డాక్టర్ పాల్వాయి వెంకటరెడ్డిని ఏ ఎస్ పి మోనిక, కొండమల్లేపల్లి సిఐ, గుడిపల్లి ఎస్సై లు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు,కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిర్మల్ సతీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య యాదవ్, మాజీ ఎంపీపీలు వంగాల ప్రతాపరెడ్డి, తేరా సత్యనారాయణ రెడ్డి, ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్, సీఐ నవీన్ కుమార్, గుడిపల్లి ఎస్ఐ డి నరసింహులు, అన్ని శాఖల అధికారులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ ఆశయాల కోసం పనిచేయాలి

బీబీనగర్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని మాజీ సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి అన్నారు. మండలంలోని గూడూరు గ్రామంలో ఈదమ్మ రజక సంఘం ఆధ్వర్యంలో బుధవారం చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎందరికో ప్రేరణగా నిలిచి ఉద్యమం ఉవ్వెత్తిన ఉప్పెనల ఎగిసిపడేలా చేసిన చాకలి ఐలమ్మకు తెలంగాణ సమాజం రుణపడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాలకూరి శ్రీనివాస్, నాయకులు ముస్కే జయపాల్ రెడ్డి, బద్దం వాసుదేవ రెడ్డి, బింగి శ్రీనివాస్, రజక సంఘం మండల అధ్యక్షులు వెంకటేష్, ఈదమ్మ రజక సంఘం అధ్యక్షులు బంద్రాల మల్లేష్, ఉపాధ్యక్షులు బంద్రాల అశోక్, ప్రధాన కార్యదర్శి గొలనుకొండ మహేష్, గోరుకంటి నరసింహ్మా, పెద్ద చిత్తారి, సత్తయ్య, సంపత్, రాజేష్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎయిమ్స్ లో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం

బీబీనగర్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:

యాద్రాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్



ఆసుపత్రిలో బుధవారం ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అహంతెం శాంతా సింగ్,డీన్ అకాడెమిక్స్ డాక్టర్ నితిన్ అశోక్ జాన్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అభిషేక్ అరోరా నాయకత్వంలో కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌తో కలిసి సైకియాట్రీ విభాగం ఆధ్వర్యంలో ఆత్మహత్య నివారణ వారోత్సవాన్ని పురస్కరించుకుని వరుస కార్యకలాపాలను నిర్వహించారు. సమాజంలో ఆత్మహత్యల నివారణ పట్ల అవగాహన పెంచేందుకు ఎయిమ్స్ లోని ఎంబిబిఎస్ విద్యార్థులు నర్సింగ్ విద్యార్థులు, మహేంద్రహిల్స్ డిగ్రీ విద్యార్థులకు "గేట్‌కీపర్ శిక్షణా కార్యక్రమాలు" నిర్వహించారు. ఆత్మహత్యల ముందస్తు హెచ్చరిక సంకేతాలను గుర్తించడానికి పలు సూచనలు అందజేశారు. ఎయిమ్స్ లో మంగళవారం సాయంత్రం విద్యార్థులు ఆత్మహత్యల కారణంగా మరణించిన వారికోసం "ఫ్లాష్‌లైట్ ఈవెంట్" నిర్వహించారు. సాధారణ ప్రజల ప్రయోజనం కోసం ఫోయర్‌లో రెండు సృజనాత్మక రోల్ ప్లేలను ప్రదర్శించారు. జగద్గిరిగుట్ట విద్యార్థులు ప్రదర్శించిన మొదటి రోల్ ప్లే "పుష్ప: తగ్గించేదే లే టు లైఫ్" ఇది ప్రముఖ తెలుగు సినిమాటిక్ థీమ్‌ను ఉపయోగించి స్థితిస్థాపకత మరియు జీవిత విలువ యొక్క సందేశాలను తెలియజేయడానికి ఒక శక్తివంతమైన ప్రదర్శన చేశారు. రెండవ రోల్ ప్లే ను ఎయిమ్స్ నర్సింగ్ విద్యార్థులు ప్రదర్శించారు. భావోద్వేగ పోరాటాలు, తోటివారి మద్దతు సహాయం కోరేలా ప్రజలను ప్రోత్సహించడంపై దృష్టి సారించారు. విద్యను అందించడానికి మాత్రమే కాకుండా కళంకాన్ని తగ్గించడానికి, మానసిక ఆరోగ్య అవగాహన, ఆత్మహత్య నివారణ సంస్కృతిని ప్రోత్సహించడానికి ఉపయోగపడతాయి.

## జిల్లాస్థాయి ఖో ఖో జట్టుకు ఎంపికైన విద్యార్థులు

**భువనగిరి రూరల్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** భువనగిరి పట్టణ కేంద్రంలోని జూనియర్ కళాశాల ఆవరణలో లో అండర్ 14 విద్యార్థుల మండల స్థాయి ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో బచ్పన్ పాఠశాల విద్యార్థులు ఖో ఖో జట్టులో జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. తమ పాఠశాలకు చెందిన ఏడవ తరగతి విద్యార్థులు ఏ దీక్షిత ,శివాని, ఎండి సిఫా,హరీమ్, డి కుశాల్ లు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల, బచ్పన్ స్కూల్ చైర్ పర్సన్ తీగల జయలక్ష్మి, ప్రిన్సిపల్ బి జోసెఫ్ ,పిఈటి పొన్నాల హరికృష్ణలు బుధవారం వర్షం వ్యక్తం చేశారు. చైర్ పర్సన్ తీగల జయలక్ష్మి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల పట్ల శ్రద్ధ చూపుతున్నామని, విద్యార్థులు చదువులతో పాటు ఆటలలో మంచి ప్రతిభ కనబరిచి రాబోవు కాలంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.

## సమాజ వికాసంలో గురువు పాత్ర ఘనం

మునిపంపులలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**రామన్నపేట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** మండలంలోని మునిపంపుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులందరినీ చప్పట్లతో స్వాగతం పలికారు. వందేమాతరం ఫౌండేషన్, సేవాభారతి సంయుక్త ఆద్వర్యంలో నిర్వ హించిన ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి మాట్లాడుతూ సమాజ వికాసంలో గురువుల పాత్ర ఘనమైనదని, జ్ఞాన సముపార్జన సక్రమంగా జరిగినపుడే సమాజం సమగ్రంగా వికసితమవుతుందని, నేర్చుకున్న విద్య పదిమందికి ఉపయోగించి నపుడే సార్థకత లభిస్తుందని, తరగని సంపాదన విద్య ఒక్కటేనని అన్నారు. సేవాభారతి వ్యవస్థాపకులు మన్నె పద్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు గురువుల మార్గదర్శనం పాటించినపుడే సమాజ శ్రేయస్సు బాగుంటుందని అన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు సంయుక్తంగా కేక్ కట్ చేసారు. అనంతరం విద్యార్థులు గురువులపై పాటలు పాడి డ్యాన్స్ లు చేసారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుమల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వసంత, మనోహర్, మంజుల, త్రివేణి ప్రసాద్, మంజుల, సరోజ, పాల్వంచ హరికిషన్, పారిజాత, రాకేష్, అమరయ్య, గణేష్, సలీం విద్యార్థులు పాల్చొన్నారు.

## స్వచ్ఛభారత్ కార్యక్రమంలో కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలి

బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్



**భువనగిరి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతున్న సేవాపక్షం కార్యక్రమాల్లో భాగంగా బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం సమావేశం కొనసాగింది.ఈ సమావేశానికి జిల్లా కన్వీనర్ పడమటి జంగన్మోహన్ రెడ్డి అధ్యక్షత వహించగా, ప్రధాన అతిథిగా జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త స్వచ్ఛ భారత్ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని,రక్తదాన శిబిరాలు నిర్వహించి ప్రాణాలను కాపాడాలని,ఆత్మనిర్భర్ భారత్ దిశగా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.పేదలు, వికలాంగులు, వెనుకబడిన వర్గాలకు సహకారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో సేవాపక్షం జిల్లా కోకన్వీనర్ మాధురి చంద్ర, జంగారెడ్డి, కత్తుల శంకర్, భూక్య నరేష్ నాయక్, మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు జైనపల్లి శ్యామ్ సుందర్ రెడ్డి, గూడూరు నరోత్తం రెడ్డి, పనాల చంద్ర శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, కాదురీ అచ్చయ్య, కార్యదర్శి కమిటికారి కృష్ణ, తడిసిన మల్లారెడ్డి, జిల్లా కోశాధికారి సోమనర్సయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రమోళి యాదవ్,బైరని, ఇంద్ర రెడ్డి, సీనియర్ నాయకులు దాసరిమల్లేశం, బంధారపు లింగస్వామి, విజయభాస్కర్ రెడ్డి, బి. అబ్బయ్య, సుర్వి శ్రీనివాస్ గౌడ్, ఎం.డి.మహమూద్ , కార్యదర్శి మంగు నర్సింహ్మా రావు, మోర్చా అధ్యక్షులు డి.ఎల్.ఎన్. గౌడ్, పక్కీర్ రాజేందర్ రెడ్డి, పట్నం కపిల్, మండల,పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, సురేష్ రెడ్డి, కాశినాథ్, శ్రీధర్ రెడ్డి, సాధానందం గౌడ్, పూజారి కుమార్ స్వామి, బొల్లు సుదర్శన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.




## వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చిట్యాల ఐలమ్మ

భువనగిరి శాసనసభ్యులు కుంబం అనిల్ కుమార్ రెడ్డి.



**వలిగొండ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :** జమీందార్ల, పటేల్ పట్వారిలా, నైజాం రజాకర్ల, దోపిడి, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన వీర వనిత చిట్యాల ఐలమ్మ అని భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం అని, ఆమె స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గరిసె రవి, మైసొల్ల ప్రవీణ్, లక్ష్మి నర్సు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ సేవలు చిరస్మరణీయం

గుండాల, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రలో అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి పురస్కరించుకొని మంగళవారం గుండాల మండల కేంద్రంలో ఘనంగా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నేతలు, ప్రజా ప్రతినిధులు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిసి బ్యాంకు డైరెక్టర్ సింగారం ఉప్పలయ్య, మరిపడిగ మాజీ ఎంపిటిసి సింగారం సునీత, తెలంగాణ రజక సంఘం రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ సూరిగెలల రమేష్, గుండాల మండల మాజీ అధ్యక్షుడు కొడాపర్తి భాస్కర్, రజక సంఘం మండల నాయకులు వట్టిపల్లి సోమరాజు, కొడపర్తి శేఖర్ నాగరాజు, సింగారం రమేష్, కొడపర్తి కనకయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని,రైతాంగం, శ్రమజీవుల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని, సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు ఆమె చూపిన ధైర్యం ప్రతి ఒక్కరికి మార్గదర్శకమని తెలిపారు.

## ఘనంగా ఐలమ్మ వర్ధంతి వేడుకలు

బొమ్మలరామారం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు రజాకార్లను ఎదిరించిన వీర వనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రజక సంఘం మండల అధ్యక్షుడు జూపల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో దొరలకు రజాకార్లకు వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం పోరాటం చేసిన ఘనత చాకలి ఐలమ్మదని నేటితరం యువత పోరాటంలో చాకలి ఐలమ్మను ఉదాహరణగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో రజక సంగం గౌరవ అధ్యక్షులు ముదిగొండ శ్రీనివాస్, ఎడిజెర్ల భూపాల్, జూపల్లి బాలకృష్ణ,వడ్లకొండ అనిల్, లింగయ్య, వెంకటేష్, రవికుమార్, యాదగిరి, జూపల్లి భారత్ రాములు, సత్యం, పలువురు రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కొరకు రైతుల ధర్నా

మాడుగులపల్లి, సెప్టెంబర్ 10(ప్రభాత వార్త



యూరియా కొరకు తెల్లవారు జామునుంచే, ప్రాథమిక సహకార సంఘం, మాడుగులపల్లి సబ్ సెంటర్ నందు పడిగాపులు కాసిన, అధికారులెవరు అందుబాటులో కీ రాక పోవడం తో, మండల కేంద్రం లో, నార్కెట్ పల్లి, అద్దంకి రాష్ట్ర రహదారి పై రైతులు ధర్నా నిర్వహించగా, దాదాపు అర్ధగంట వరకు వాహనాలు నిలిచి పోయి, వాహన దారులు, ప్రయాణీకులు ఇబ్బందులకు గురికాగా, పోలీసుల జోక్యంతో,ఇటు వ్యవసాయ అధికారి శివరాం లు సర్ది చెప్పడం తో ధర్నా విరమించినట్లు పోలీసులు తెలిపారు. కాగా సకాలంలో రైతులకు సరిపడా యూరియాను రైతులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు వాపోయారు.

## ఉపాధి హామీ పనులపై ఓపెన్ ఫోరం

వేములపల్లి,సెప్టెంబర్ 10(ప్రభాత వార్త



45 వేల రూపాయలు రికవరీ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ పథకం పనుల సామాజిక తనిఖీపై ఓపెన్ ఫోరం నిర్వహించారు చేసిన సామాజిక తనిఖీపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పిఓ నవీన్ మాట్లాడుతూ 12 గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన 196 పనులకు మూడు కోట్ల 8 లక్షల 7 వేల 677 రూపాయలు, 45 పంచాయతీరాజ్ పనులకు రెండు కోట్ల 48 లక్షల 56వేల ఎనిమిది వందల నలభై నాలుగు రూపాయలు మంజూరు అయ్యాయి అన్నారు. గ్రామాలలో నిర్వహించిన పనుల్లో ఉన్న స్వల్ప అవకతవ కలపై 45 వేల రూపాయలు జరిమానా, రికవరీ చేసినట్లు తెలిపారు. కూలీలకు పని చేయకుండా వేతనాలు ,హరితహారం మొక్కల అంశాలలో బాధ్యులపై జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి వేణుగోపాలరావు, క్వాలిటీ కంట్రోల్ అధికారి ఫసివుద్దీన్, ఏపీఓ శ్రీనివాసరెడ్డి, ఎస్ఆర్పి రంజిత్, ఎంపీఓ లలిత, మీరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పని చేయాలి.

మిర్యాలగూడ. సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త:



రజాకార్ల కబంధహస్తాలలో బంది అయిన తెలంగాణ అస్తిత్వం కోసం పోరాడిన తెలంగాణ ఉద్యమకారిణి, తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత చాకలి ( చిట్యాల) స్ఫూర్తితో పని చేయాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక, ఆధునిక మార్పు కొరకు నడుం బిగించి, భూమి కొరకు భుక్తి కొరకు వెట్టి చాకిరి విముక్తి కొరకు సాగిన తెలంగాణ సాయుధ రహితంగా పోరాటానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ నేటి యువతకు ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు దేశి రెడ్డి శేఖర్ రెడ్డి. ముదిరెడ్డి నర్సిరెడ్డి. నాయకులు చిలుకూరి బాలు. గోవర్ధన చారి. శ్రీనివాస్. 25వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి.పాతర పోయిన వెంకటయ్య. బిక్షం తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా పట్టణంలోని హనుమాన్ పేటలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల లేసినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు దైద శ్రీనివాస్, ఇందిరమ్మ కాలనీ రజక సంఘం అధ్యక్షులు కొమర్రాజు వెంకన్న, దైద సంజయ్ కుమార్, ఉబ్బపల్లి శంకర్, శ్రీకాంత్, పవన్ తదితరులున్నారు

## బాధ్యతలు స్వీకరించిన గ్రామ పాలనధికారులు

మాడుగులపల్లి, సెప్టెంబర్ 10(ప్రభాత వార్త



మండల వ్యాప్తంగా ఉన్న 21రెవిన్యూ గ్రామాలకు గాను క్లస్టర్ ల వారిగా 9 క్లస్టర్ లకు 9మంది గ్రామ పాలనాధికారు లు బుధవారం తహసీల్దార్ సరోజపావని ని, మర్యాదపూర్వకంగా కలసినట్లు తెలిపారు. ఇంద్రవల్లి ప్రశాంత్, చెరువుపల్లిదావారం, సోమగాని సతీష్, కన్నెకల్, కేశవా పురం, గోపాలాపురం, పెదామం శ్రీనివాస్, ఇందుగుల, మాడుగులపల్లి, ముసుకు వెంకన్న, కుక్కడం, గండ్రవాని గూడెం, తక్కెళ్ళ రవి, గజాలపురం, పూసలపాడు, అభంగా పురం, జాకటి ఇసాక్, అగామోత్కూర్, భీమన పల్లి, కొయ్యలపాడు, తేజస్వీని, తోపుచర్ల, బొమ్మకల్, రామారావు, పాములపాడు, చిరుమర్తి, చింత ప్రశాంత్ కల్వల పాలెం గ్రామాలలో విధులలో చేరినట్లు, క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికై కృషి చేయనున్నట్లు తెలిపారు.కార్యక్రమం డిప్యూటీ తహసీల్దార్ కత్తుల సైదయ్య, ఆర్ ఐ సత్య నారాయణ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రదర్శనకు ఓటర్ తుది జాబితా

మిర్యాలగూడ. సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త



మిర్యాలగూడ మండల పరిధిలోని ఓటర్ల తుది జాబితా మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ప్రదర్శించినట్లు ఎంపిడివో శేషగిరి శర్మ తెలిపారు. ఈ మేరకు బుధవారం కార్యాలయం ఉద్యోగులతో కలిసి ఎంపిటిసి, జెడ్పిటిసి స్థానాల వారీగా గుర్తించిన పోలింగ్ స్టేషన్స్ ఓటర్ జాబితా ని కార్యాలయంలో విడుదల చేసి ప్రదర్శించారు. ప్రజల సందర్శనార్థం నోటీసు బోర్డులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జూలకంటి వెంకట్ రెడ్డి. కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్ రావు సీనియర్ అసిస్టెంట్ జమాల్ పాషా. టైపిస్ట్ ఫిరోజ్. కంప్యూటర్ ఆపరేటర్లు నాగేంద్ర చారి. పృధ్వి. నారాయణ దాస్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాలకు బస్ సౌకర్యం కల్పించాలి

మిర్యాలగూడ. సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలంలోని తుంగపాడ్ మోడల్ స్కూల్, కళాశాలలకు బస్ సౌకర్యం కల్పించాలని ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ యూనియన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు బుధవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి సుమారు 300 మంది వరకు విద్యార్థులు బస్ పాస్ ల మీద ఆధారపడి తుంగపాడ్ మోడల్ స్కూల్, కళాశాలలకు వెళ్తున్నారు. పాఠశాల సమయానుకూలంగా బస్సులు నడిపేలా అధికారులు చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ నల్లగంతుల అజయ్, డివిజన్ కన్వీనర్ వరికుప్పల రవి.శంకర్ , మణి, ఎండి ఫయాజ్, అజయ్, సతీష్ , కైఫ్ తదితరులు పాల్గొన్నారు.




## పాఠశాల మౌలిక వసతులపై ఆరా తీసిన స్పెషల్ ఆఫీసర్

మాడుగులపల్లి, సెప్టెంబర్ 10(ప్రభాత వార్త



కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై, మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు. విద్యార్థులకు అందిస్తున్న మెనును పరిశీలించారు. వారి వెంట మాడుగుల పల్లి తహసీల్దార్ సరోజపావని,ఎంపిడిఓ సంగీత, డి టీ కత్తుల సైదయ్య, ఆర్ ఐ సత్యనారాయణ తదితరులున్నారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మహిళా లోకం పనిచేయాలి

వేములపల్లి,సెప్టెంబర్ 10(ప్రభాత వార్త



వేములపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి నిర్వహించడం జరిగింది. చాకలి ఐలమ్మ మెరిసే విప్లవ ధ్రువతార దొరల పెత్తనాన్ని ఎదిరించిన దేశాలు రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి దారి చూపిన వీరమాత, వీర తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం భుక్తి కోసం భూమి విముక్తి కోసం రజాకార్లపై పోరాటం జరిపి దొరలకు వ్యతిరేకంగా నిలబడి తన భూమిని తను రక్షించుకుంటూ ఎంతోమంది పేదవారికి భూమి పంచి ఇచ్చిన ఘనత ఆమెకు ఉన్నది. కార్యక్రమంలో వేములపల్లి మండల ఎక్స్ వైస్ ఎంపీపీ, పాదురు గోవర్ధన శశిధర్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు రోడి శ్రీనివాస్ రైతు సంఘం జిల్లా నాయకులు పాల్వాయి రామ్ రెడ్డి సిఐటియు మండల కన్వీనర్ కోడి రెక్క వెంకన్న మండల కమిటీ సభ్యులు వద్దగాని సైదులు పెంటమల్ల సుకన్య పుట్ట రేనయ్య పిఎన్ఎం జిల్లా నాయకులు పుట్టల సైదులు సిపిఎం నాయకులు పొదిల వెంకన్న వీరయ్య వెంకటేశ్వర్లు నారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్ అదృశ్యం

మిర్యాలగూడ. సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న ఆటో డ్రైవర్ పానుగోతు సందీప్ ఈ నెల 8న భార్యతో గొడవపడి ఇంటి నుంచి వెళ్ళాడు. నేరుగా ప్రకాష్ నగర్లో నివాసం ఉంటున్న తన బావ నేనావత్ గోవింద్ వద్దకి వెళ్లిన సందీప్ వరంగల్లో చదువుతున్న తన చిన్న కొడుకు మహేష్ వద్దకు వెళ్ళాలి, నన్ను రైల్వే స్టేషన్లో దింపమని కోరగా అతడు రైల్వే స్టేషన్ వద్ద దింపి వెళ్ళాడు. ఆ తర్వాత నుంచి కుటుంబ సభ్యులు పలుమార్లు ఫోన్ చేసినా స్విచ్ ఆఫ్ వస్తుందని పానుగోతు సందీప్ తమ్ముడు పానుగోతు మేఘ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

# మున్సిపాలిటీ పరిధిలో స్థానిక సమస్యలు పరిష్కరించాలి

హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త) : హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డుల్లో నెలకొ న్న ఉన్న అభివృద్ధి, మౌలిక సమ స్యలను పరిష్కరించాలని సిపిఐ(ఎం)పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా మున్సి పాలిటీ పరిధిలో నెలకొన్న సమ స్యలపై ఆయా వార్డుల్లో క్షేత్ర స్థాయిలో సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో సర్వే నిర్వహించి బుధవారం కమిషనర్ కే.శ్రీనివాస్ రెడ్డి కి సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రం అందించారు. ఈసందర్భం గా పల్లె వెంకటరెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పాలకవర్గం లేకపోవడం వల్ల వార్డుల్లో ఎక్కడ సమస్యలు అక్కడే అపరిష్కృతంగా ఉన్నాయన్నారు అంబేద్కర్ నగర్ కాలనీలో మున్సిపాలిటీ స్థలం అపరిశుభ్రతతో బురద మయంగా ఉందని వెంటనే ఆ ప్రదేశాన్ని శుభ్రం చేసి చేసి పల్లె ప్రకృతి వనం గా తీర్చిదిద్దాలని కోరారు. అనేక వార్డులలో మురుగు కాల్వలు సక్రమంగా లేక వర్షం వస్తే నడిచేందుకు వీలు



లేకుండా మురుగు నీరు పేద ప్రజల నివాస గృహాల్లోకి చేరుతుందన్నారు. 14 వ వార్డులో తాగునీరు సమస్య తీవ్రంగా ఉందని వెంటనే పరిష్కరించడంతోపాటు 5, 6 వార్డుల పరిధిలో మినీ ట్యాంక్ బండ్ గా మార్చబోతున్న ఊర చెరువు నిండా ఊరి మురికి నీరు చేరి దుర్గంధం వెదజల్లడంతో పాటు దోమల బెడద విపరీతంగా ఉందన్నారు.సబ్ జైల్ నుండి వెలువడే మురుగు నీరు డ్రైనేజీ లో నేరుగా వదులుతున్నందుతో ఆప్రాంత ప్రజలు దుర్గందం తట్టుకోలేక పోతున్నారని, ఇండ్ల లో ఉండలేకపోతున్నారని మురుగు నీటిని పైపుల ద్వారా వెళ్లేలా చేసి మెయిన్ డ్రైనేజ్ లోకి మరలించాలన్నారు. పట్టణం లో అనేకచోట్ల వీధిలైట్లు వెలగట్లేదని రాత్రి వేళలో ఆయా కాలనీవాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాల న్నారు. గ్రంథాలయం పక్కన వీధి సిసి రోడ్డుగా మార్చాలని కోరారు. ఈ విషయంలో కమి షనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడు తూ తన పరిధి లో ఉన్న సమ స్యలను పరిశీలించి పరిష్కరి స్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, నాయ కులు చిన్నం వీరమల్లు నకిరె బోయిన శంభయ్య, రేపాకుల వీరస్వామి, శీలం సాంబయ్య శీలం వెంకన్న, చింతకాయల పర్వతాలు,మల్లయ్య మీసాల వీరబాబు, ముసిని శంభయ్య పంగా వెంకటి, దుగ్గి వేణు,ఇంటి తిరపయ్య, ఇంది రాల నరేష్, వట్టికూటి నాగేశ్వరరావు నకిరె బోయిన శంకర్, పంగా కృష్ణ, చింతకాయల నాగ రాజు, అలివేలు గోవిందు, వెంకన్న, తురక విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ పన్ను స్లాబ్ ల సవరణ హర్షనీయం..

. హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 10, ప్రభాత వార్త: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జీఎస్టీ పన్నుల స్లాబ్ ల సవరణ చేయడం ఎంతో గొప్ప హర్షణీయ విషయమని బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ అన్నారు. బుధవారం భారతీ య జనతా పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జీఎస్టీ స్లాబులను సవరించడం ను హర్షిస్తూ నాయ కులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పాలనలో పన్నుల వ్యవ స్థ అస్తవ్యస్తంగా ఉండడం వలన పేద, మధ్యతరగతి కుటుంబాల పై ఎక్కువ పన్నుల భారం పడేది అన్నారు.



అలాగే కొంతమంది బడా అక్రమ వ్యాపారులు ఈ పన్నుల వ్యవస్థలో ఉన్న లొసు గులను ఉపయోగించుకొని పన్నులు కట్టకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేవారన్నా రు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పన్నుల వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి జీఎస్టీ రూపంలో కొత్త ఏక పన్నుల వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు. జీఎస్టీ పన్ను వల్ల పన్నులు కట్ట ని వారు పన్నులు చెల్లించేలా మారి కేంద్ర ప్రభుత్వ ఆదాయం గణనీయంగా మెరుగుపడిందని అన్నారు. అలాగే ప్రధానమంత్రి మోడీ గతంలో జీఎస్టీ లో ఉన్న నాలుగు రకాల పన్ను స్లాబులను సవరించి, రెండు రకాల స్లాబుల ను అమ్మల్లోకి తెచ్చారని తెలిపా రు. దీనితో పేద, మధ్య తరగతి కుటుంబాలతోపాటు చిన్నచిన్న వ్యాపారస్తులకు లాభం చేకూరు తుందని తెలిపారు. ఈ కార్యక్ర మం లో బీజేపీ జిల్లా నాయకులు దేనుమ కొండ రామరాజు, నాయ కులు గుండా గోపి, పైడిమర్రి విజ య్, చుక్క హరీష్, కంటు నాగ రాజు, బలవంత్ సింగ్, రంగనాథ్ తదితర నాయకులు పాల్గొన్నా రు.

# మాజీ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గెల్లి అప్పారావు మృతి

హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 10, ప్రభాత వార్త : హుజూర్ నగర్ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘ సీనియర్ నాయకుడు మాజీ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గెల్లి అప్పారావు (74) బుధవారం ఉదయం గుండెపో టుతో మరణించారు. ఈ సంద ర్భంగా పలువురు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పలు పార్టీల నాయకులు, మాజీ కౌన్సిలర్స్ ఆయన నివాస గృహంలో పార్థివ దేహం పై పూలమాలలు వేసి





ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామ ర్శించారు కాగా గెల్లి అప్పా రా వు కొడలు గెల్లి అర్చన రవి గత మున్సి పార్టీ చైర్ పర్సన్ గా పని చేయగా ఆయన కు మారుడు గెల్లి రవి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధా న కార్యదర్శిగా ప్రస్తుతం పని చేస్తున్నారు.

# 11 నుండి 20 వరకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు

నేరేడుచర్ల సెప్టెంబర్ 10 ప్రభాతవార్త ఈనెల 11 నుండి 20 వరకు నిర్వహించేతెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పారేపల్లి శేఖర్ రావు కోరారు. బుధవారం నేరేడుచర్ల మండలం ఫత్తేపురం గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఒక చారిత్రాత్మక ఘట్టమని, మొదట వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటం క్రమేపీ భూమికోసం భుక్తి కోసం పోరాటంగా జరిగిందన్నారు. ఈ పోరాటంలో సుమారు 4000 మంది కమ్యూనిస్టులు అమరులైనారని, ఈ ప్రాంతంలోని దాసారం, కల్లూరు, పెంచికల్ దిన్న,పత్తేపురం, మేదారం గ్రామాల నుండి అనేకమంది కార్యకర్తలు ఎలాంటి స్వార్థం లేకుండా సాయుధ పోరాటంలో పాల్గొన్నారని. ఆ పోరాటంలో పాల్గొని వారు చేసిన త్యాగాలను స్మరించుటకై తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈనెల 17న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్స వాల సంస్మరణ సభకు సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బృందా కారత్ హాజరవుతారని సభకు అన్ని వర్గాల ప్రజలు మేధావులు, ఉపాధ్యాయులు కార్మికులు, కర్షకులు కమ్యూనిస్టులు, అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శీను,మండల కమిటీ సభ్యులు మర్రి నాగేశ్వరరావు, మామిడి నాగ సైదులు, కట్ల మధుబాబు, అలవాల శ్రీధర్, బుడిగ ధనుంజయ, మచ్చ సోమయ్య ,ఆరే వెంకటయ్య పర్స నబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.




# జడ్పిటిసి, ఎంపిటిసి తుది ఓటర్ జాబితా విడుదల



నేరేడుచర్ల సెప్టెంబర్ 10 ప్రభాతవార్త నేరేడుచర్ల మండలంలోని జెడ్ పి టి సి, ఎంపీటీసీ స్థానాల ఓటర్ తుది జాబితాను బుధవారం ఎండిఓ సోమ సుందర్ రెడ్డి విడుదల చేశారు, మండలంలోని జెడ్ పి టి సి, 7 ఎంపీటీసీ స్థానాలలో 42 పోలింగ్ బూతులలో 22142 మంది ఓటర్లు నమోదు చేసుకున్నట్లు తెలిపారు, వీరిలో 10720 మంది పురుషులు 11422 మంది మహిళా ఓటర్లు ఉన్నట్లు వెల్లడించారు, దాచారంలో 3010, మేడారంలో 3985, కల్లూరులో 2084, పెంచికల్ దిన్న లో 2542, సోమారంలో2784, చిల్లేపల్లిలో 2865, దిర్శించర్లలో 4872 మంది ఓటర్లు నమోదు చేసుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



నేరేడుచర్లసెప్టెంబర్10ప్రభాతవా తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు విప్లవనారి చాకలి ఐలమ్మ 45వ వర్ధంతిని నేరేడుచర్లలో బుధవారంఘనంగాజరుపుకున్నారు,ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, ఎస్ సి, ఎస్ టి, బీసీ మైనారిటీ వర్గాల జిల్లా అధ్యక్షుడు రాపోలు నవీన్ రజక సంక్షేమ సంఘం రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు చిలక రాజు శ్రీను బీసీ జేఏసీ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి సుం ద రయ్య బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ రాజు వెంకట్ నేరేడుచర్ల గ్రంథాలయం మాజీ చైర్మన్ గుర్రం మార్కండేయ పిల్లలమర్రి పుల్లారావు, యల్లబోయిన సింహాద్రి కొదమగుండ్ల నగేష్ ఇంజమూరి వెంకటయ్య అవిరేండ్ల నాగేందర్ అమరారపు పున్నయ్య బత్తిని శ్రీనివాస్ తక్కెళ్ళ నాగార్జున జిలకర రామస్వామి వల్లం కొండ హరిబాబు పిల్లుట్ల వెంకన్న పరికె భరత్ ఏసు మల్ల సతీష్ జంపాల వెంకన్న పాల్గొన్నారు

# ముగిసిన 100 రోజుల ప్రణాళిక

నేరేడుచర్ల సెప్టెంబర్ 10 ప్రభాతవార్త నేరేడుచర్లమున్సిపాలిటీలో చేపట్టిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం నూరవ రోజు బుధవారం ముగిసింది, 2,9వ వార్డులలో తడి చెత్త పొడి చెత్త మీద ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం , డెంగ్యూ మలేరియాపై ర్యాలీ తీసి, దోమల వ్యాప్తి చెందకుండా ఇండ్లలో వీధులలో డ్రైనేజ్ వెంబడి స్ప్రేయింగ్ చేసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు , రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించారు,పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు విధి వ్యాపారులు సిబిజిగ్రూపులు ఏర్పాటు చేయ టకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు ,నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను , ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు ,ఈ కార్యక్రమంలో ఆర్ ఓ జి.శ్రీనివాస రావు , కార్యాలయ , వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘాల సభ్యులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు : ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

మోటకొండూర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:





మోటకొండూర్ అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం రాత్రి మండల పరిధిలోని వర్టూరు గ్రామంలో దళితవాడలో పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా ఆడేపు లక్ష్మయ్య కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేసి అక్కడే బస చేసి బుధవారం ఉదయం మార్నింగ్ వాక్ లో భాగంగా 25 మందికి ఇందిరమ్మ ఇళ్ల ధ్రువ పత్రాలను పంపిణీ చేసి పది ఇండ్లకు ముగ్గు పోసి భూమి పూజ నిర్వహించారు.అనంతరం పత్రికావిలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో తెలంగాణలో నాలుగు లక్షల యాభై వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారని అందులో భాగంగా ప్రతినియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ 2007 సంవత్సరంలో వాసాలమర్రి, వర్టూరులలో గ్రామాలలో పల్లె నిద్ర,బసచేసి దళితవాడలో డబుల్ బెడ్ రూమ్ లు కట్టిస్తామని,దళిత బంధు ఇస్తామని చెప్పి, అధికారంలో ఉన్న 10 సంవత్సరాలలో ఒక్క ఇల్లు,రేషన్‌కార్డులు కూడా ఇవ్వని ప్రభుత్వం మాట తప్పిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు.రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేతుల ప్రభుత్వం అని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ఎస్సీ,ఎస్టీ మైనార్టీలకు బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తుందని తెలిపారు.అసలైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందిస్తామని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే స్టీలు సిమెంటు ఇవ్వడం జరిగిందని,ఇసుక సప్లై కూడా లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులలో వికలాంగులకు 50 బస్తాల సిమెంట్ బస్తాలు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందిస్తున్నామని తెలిపారు.వర్టూరు గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంతో శ్రీకారం చుట్టామని తెలిపారు పల్లెనిద్ర మార్నింగ్‌వాక్ లతో ప్రజల ముంగిట్లో అధికారులు రావడంతో త్వరగా సమస్యలు పరిష్కరించడానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.పల్లెనిద్ర, మార్నింగ్‌వాక్ లలో తనతోపాటు పాల్గొన్న అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావు,డి ఆర్ డి ఎపిడి నాగిరెడ్డి,ఆర్‌డబ్ల్యు ఎస్ డి ఈ పద్మావతి, ఎం పి డి ఓ ఇందిర తహసీల్దార్ నాగదివ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లల సంజీవరెడ్డి,డిసిసి అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి,ఎఎంసి చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, మోటకొండూర్ మండల పార్టీ అధ్యక్షుడు గంగాపురం మల్లేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ బాస్కు రునిరఘునాధరాజు,కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల నాయకులు కొంతం మోహన్‌రెడ్డి,నేమ్మాని సుబ్రహ్మణ్యం,భూమండ్ల శ్రీనివాస్,వంగాల మల్లేష్ గౌడ్,తండ రంగయ్య గౌడ్,కంకాల ఎలేందర్, ఎర్మినేటి జంగారెడ్డి,మోర శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరు లు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

తుర్కపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశంలో పుట్టడం మన అదృష్టమని, ఈ మట్టిలో పుట్టి ఉపాధ్యాయునిగా అనేకమంది విద్యార్థులను తీర్చిదిద్ది భారత రెండవ రాష్ట్రపతిగా సేవలందించిన సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా గురుపూజోత్సవాన్ని నిర్వహించుకోవడం ఉపాధ్యాయుల వృత్తికి దక్కిన గౌరవం అని అన్నారు.ఆది గురువైన అమ్మానాన్నలను, విద్య నేర్పిన గురువులను ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు తమ శక్తి యుక్తులను ధారపోసి విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చేలా ప్రయత్నాలు సాగించాలని అభిలాషించారు.విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ పుస్తక పఠనం మార్చుకోవాలన్నారు. తద్వారా అవగాహన పెంచుకొని భవిష్యత్తులో ఉన్నత గా ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయి ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయ పురస్కారం పొందిన రాంపల్లి శ్రీనివాస్ ని ఉపాధ్యాయ బృందము,సాదుల్లా సాయిరాం టీం అండ్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసిఎస్ సభ్యులు సాయిరాం, ఉపాధ్యాయులు దేశ శ్రీనివాసాచారి, పెద్ది బిక్షమయ్య, పలుగుల సతీష్ కుమార్ ,జ్యోతి, చింతలపూడి విశ్వేశ్వరరావు, శ్రీరాంభట్ల మాధురి ,బొసెట్టి విష్ణు, బీరవెల్లి హరిత, బండి మధుకర్, రాజమైన అంబాజీ, ఆదరాశి పల్లి వెంకటలక్ష్మి ,మల్లెం చంద్రమోళి, భూక్య గోవింద్, నారీ అనూష, సిఆర్పి లు పెద్దాకుల భాస్కర్, అతిథి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెట్రోల్ డబ్బాతో నిరసన

ఆలేరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:



తమ భూమిని తమ పేరున కాకుండా ఇతరుల పేరున అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపిస్తూ మండలంలోని శారాజీపేట గ్రామానికి చెందిన కూరెళ్ల చక్రమ్మ తన కుటుంబసభ్యులు కూరెళ్ల ఆంజనేయులు, గాయత్రి, అజయ్ కలిసి బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట పెట్రోల్ డబ్బాతో ధర్నా చేశారు. ఈ సందర్భంగా.ఆమె మాట్లాడుతూ.తన భర్త మధుసూదన్, మామ కూరెళ్ల వీరయ్య మృతి చెందారని.. మామ పేరున సర్వే నెంబర్ 557లో 8 గుంటలు భూమి ఉందని ఆ. భూమిని పోతీ చేయాలని 8 నెలల క్రితం దర ఖాస్తు చేసుకున్నా ఇంతవరకు అధికారులు పోతి చేయకుండా మరోకరికి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశా రని ఆరోపించారు. తహసీల్దార్ ఆంజనేయులు వచ్చి న్యాయం చేస్తామని నచ్చజెప్పడంతో నిరసన విరమించారు.

## మండల ఫైనల్ ఓటర్ జాబితా విడుదల చేసిన ఎంపీడీవో

తుర్కపల్లి , సెప్టెంబర్10,ప్రభాతవార్త:



జడ్పిటిసి ,ఎంపీటీసీల ఎలక్షన్లో 2025 కు సంబంధించి తుర్కపల్లి మండలంలోని ఎన్నికల నిర్వహణకై ఫైనల్ ఓటర్ జాబితాను ఎంపీడీవో లెంకల గీతారెడ్డి బుధవారం విడుదల చేశారు. మండల పరిషత్ కార్యాలయం నందు ఆమె మాట్లాడుతూ 55 పోలింగ్ స్టేషన్లో 27,977 ఓటర్లు ఉన్నారని, అందులో పురుషులు 13,846,మహిళలు 14,131 మంది ఉన్నారని, తుర్కపల్లి మండలంలోని 33 గ్రామపంచాయతీల్లో కూడా ఫైనల్ ఓటర్ లిస్ట్ విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ దంతూరి వెంకటేశ్వర్లు, సూపరిండెంట్ జె. వినోద్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్, కార్యాలయ సిబ్బంది ఇమ్రాన్, ప్రసన్న పాల్గొన్నారు.




## రైతులకు సరిపడే యూరియాను పంపిణీ చేస్తాం : ఏడిఏ

తుర్కపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:



రైతులకు సరిపడే యూరియాను పంపిణీ చేస్తామని ఏడిఏ శాంతి నిర్మల అన్నారు.బుధవారం తుర్కపల్లి మండలం వీరారెడ్డి పల్లి గ్రామంలోని రైతు వేదికలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో యూరియా విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గంధ మల్ల, వీరారెడ్డిపల్లి రెండు సెక్టార్ల రైతులకు యూరియా ఇబ్బందులు లేకుండా యూరియా విక్రయ కేంద్రాన్ని ప్రారంభించినట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తుర్కపల్లి పిఏసిఎస్ కు దూరంగా ఉన్న గ్రామ రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వీరారెడ్డిపల్లిలో విక్రయ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.గ్రామంలో 220 యూరియా బస్తాలను అందుబాటులో ఉంచినట్లు ప్రతిరోజు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.రెండు ఎకరాలకు ఒక్క బస్తా చొప్పున పంపిణీ చేస్తామని, రైతులు ఇబ్బందులకు గురికా వద్దని, రైతులకు సరిపడే యూరియా అందజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని శ్రీఉమా,పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి,ఏఈఓ తిరుమలరావు,పిఏసిఎస్ సీఈవో నారా రమేష్, బోరెడ్డి జనార్ధన్,రైతులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట క్షేత్రంలో నిత్య కల్యాణం

యాదగిరిగుట్ట , సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం స్వామివారి నిత్య కల్యాణాన్ని అర్చకులు ఘనంగా జరిపించారు.ఉదయాన్నే ఆలయాన్ని తీసిన అర్చకులు సుప్రభాతం ఆరాధన నిర్వహించారు. అనంతరం నిజాభిషేకం, అర్చన చేపట్టారు.ప్రథమ ప్రాకారమండపంలో సుదర్శన నారసింహహోమాన్ని జరిపించి,అనంతరం గజవాహనసేవ,నిత్య కల్యాణం,బ్రహ్మోత్సవం వంటి పూజలు చేశారు.ముఖ మండపంలో సువర్ణ పుష్పార్చనమూర్తులకు అష్టోత్తర పూజలు చేసిన ఆలయ అర్చకులు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హుజూర్‌నగర్ రూరల్ ,సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:

నేడు మండల పరిధిలోని వేపల సింగారం సబ్ స్టేషన్ లో మెయింటినెన్స్ వర్క్ కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు ఏఈ రాంప్రసాద్ బుధవారం ప్రకటనలో తెలిపారు. వేపల సింగారం, మద్దుమ్ నగర్, ఎర్రగట్టు గ్రామాల పరిధిలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలకు వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరారు .

## యూరియా పంపిణీ పై ఆర్డీవో ఆకస్మిక తనిఖీ

నూతనకల్.. సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త)..

మండల కేంద్రంలోని పిఏసిఎస్ వద్ద యూరియా పంపిణీ పై సూర్యాపేట ఆర్డీఓ వేణు మాధవరావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అధికారుల



సమన్వయంతో యూరియాను తీసుకోవాలని రైతులు అధికారులకు సహకరించాలని కోరారు ప్రతి రైతుకు యూరియాను అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు అనంతరం యూరియా నిల్వలో సరఫరా విధానం టోకెన్ల ఆధారంగా పంపిణీ గురించి అధికారులకు ఆదేశించారు అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో మండలంలో కొత్తగా విధిలోకి చేరిన జిపిఓ ల తో సమావేశం నిర్వహించి వారికి విధులపరంగా దిశా నిర్దేశం చేశారు ప్రజల సమస్యలను గమనించి వెంటనే స్పందించాలని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్ పర్సన్ జయసుధ సుధాకర్ రెడ్డి తుంగతుర్తి సీఐ నరసింహారావు తాసిల్దార్ శ్రీనివాస్ రావు ఎస్సై నాగరాజు మండల వ్యవసాయ అధికారి మల్లారెడ్డి జానయ్య భవ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి గుగులోతు కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తుది ఓటర్ల జాబితా ప్రదర్శన

నూతనకల్... సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త)..

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సాధారణ



ఎన్నికలలో భాగంగా ఎంపీటీసీ స్థానాలవారీగా తుది ఓటర్ జాబితాను. పోలింగ్ కేంద్ర నమూనాల జాబితాను మండల పరిషత్ కార్యాలయంలో ప్రదర్శన చేయడం జరిగిందని ఎంపీడీవో సునీత బుధవారం తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 17 గ్రామ పంచాయతీలకు గాను 10 ఎంపిటిసి స్థానాలు 53 ఎంపీటీసీ పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు వారు తెలిపారు మండలంలో మొత్తం ఓటర్లు 29066 ఇందులో పురుషులు 14503 మహిళలు 14563 ఉన్నట్లు తెలిపారు..

## ఘనంగా రజక సంఘం అధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి

తుంగతుర్తి. సెప్టెంబర్ 10. ప్రభాతవా

భూమి కోసం బుక్తి కోసం వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన బహుజన బతుకమ్మ తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ అని రజక సంఘం నాయకులు చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటు సంఘం అధ్యక్షులు పూసపల్లి శ్రీనివాస్ అన్నారు . బుధవారం మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్యాంక్ బండ్ పైన చాకలి ఐలమ్మ విగ్రహన్ని ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రజక సంఘం నాయకులు వడ్లకొండ శ్రీనివాస్ నారాయణదాసు నాగరాజు మడి పెద్ది అంజయ్య అక్కినపల్లి రాములు అమన గంటి నగేష్ రాచకొండ నాగరాజు మరిపల్లి వీరయ్య తదితరులుపాల్గొన్నారు.



## యూరియా కోసం బారులు తీరిన రైతులు

తుంగతుర్తి. సెప్టెంబర్ 10. ప్రభాతవా

వర్షాకాలం వరి పంట పొట్ట దశలో కొంత కరుకుదశలో కొంత ఉండగా పంట కావలసిన యూరియా కొరత తీవ్రంగా ఉండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .తుంగతుర్తి మండల కేంద్రానికి ఏ దుకాణానికి యూరియా లారీ వచ్చిన వందల సంఖ్యలో రైతులు దుకాణం వద్దకు పరుగెడుతున్నారు. పోలీస్ బందోబస్తు మధ్య దుకాణ దారులు యూరియా అమ్మాల్సి వస్తుంది. రైతు సేవ సహకార సంఘం సొసైటీ ,అలాగే ఆగ్రో సెంటర్ వారికి యూరియా సరఫరా అవుతుండగా వందలాదిగా రైతులు యూరియా లారీ రాగానే యూరియా కోసం



తోపులాడుకుంటున్నారు. తుంగతుర్తి మండలం లో భారీ వర్షాల కారణంగా చెరువులు కుంటలు ఒకేసారి నిండడం తో పొలాలు మొత్తం సాగయ్యాయి. వెనుక ముందు చూడకుండా రైతులు కొద్దిపాటి భూమిని వదలకుండా నాట్లు వేశారు. తీరా నాట్లన్నీ పూర్తయ్యాక ఎరువుల కోసం దుకాణాల వద్దకు వెళితే యూరియా దొరకకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన గురవుతున్నారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం సొసైటీకి యూరియా వచ్చిందని తెలియగానే వందలాదిగా రైతులు సొసైటీ ముందు గుంపులు గుంపులుగా నిల్చున్నారు. తుంగతుర్తి పోలీసులు బందోబస్తు నిర్వహిస్తూ ఒక్కరు ఒక్కరిని దుకాణంలోకి అనుమతిస్తూ ఆధార్ కార్డు చూసి రైతులను నిర్ధారించుకొని యూరియా ఇవ్వడం జరుగుతుంది. ఏది ఏమైనా యూరియా కొరత రైతులను ఇళ్లల్లో ఉండకుండా చేస్తుందనడంలో సందేహం లేదు. ఎప్పుడు యూరియా వస్తుందా ఎప్పుడు తాము దుకాణాల వద్దకు పరిగెత్తాలా అనే ఆలోచనలోనే రైతులు ఉన్నారు కొంతమంది రైతులు తుంగతుర్తి కి సద్ది కట్టుకుని రావడం కనిపిస్తోంది. రాత్రిళ్ళు కూడా ఇక్కడే ఉం డిఏ తెల్లవారుజామున లారీ వస్తుందని చూసుకుంటూ ఉండడం రైతులకు గత వారం రోజులుగా పరిపాటిగా మారింది. యూరియా ఎప్పుడు రైతులకు సరిపోయేంత అందుతుందా లేక పరిస్థితులు ఇలాగే కొనసాగుతాయా అనే ఆందోళన రైతులలో కనిపిస్తుంది. ఏది ఏమైనా వరుణుడు కరుణించి వాతావరణము అనుకూలించి పంటలు ఏపుగా పెరుగుతున్న వేళ హఠాత్తుగా యూరియా కొరత రావడం రైతులను కలిసి వేస్తుంది. ఇకనైనా అధికారులు స్పందించి చాలినంత యూరియా రైతులకు అందించాలని యావత్ రైతాంగం కోరుతుంది.

## మరణానంతరం కూడా ఉపయోగపడటం అభినందించదగ్గ విషయం

**మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి**

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:

జీవించి ఉన్న కాలంలోనే కాకుండా మరణానంతరం కూడా సమాజానికి ఉపయోగపడటం అనేది చాలా గొప్ప విషయమని, ప్రతివారు అభినందించే పరిణామమని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) జిల్లా ప్రధాన కార్యదర్శి, న్యాయవాది డాక్టర్ బంటు కృష్ణ మాతృమూర్తి బంటు బుచ్చమ్మ ఇటీవల మరణించిన సందర్భంగా బుధవారం బంటు కృష్ణ స్వగృహంలో కృష్ణతోపాటు ఆయన కుటుంబాన్ని జగదీష్ రెడ్డి పరామర్శించారు. బంటు బుచ్చమ్మ మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ కాలక్రమంలో మానవుని మనస్తత్వంలో వస్తున్న మార్పుల ప్రకారం అనేకమంది ఇటీవల తమ కుటుంబ సభ్యులు మరణిస్తే మెడికల్ కళాశాలలకు ఇవ్వడం హర్షణీయం అన్నారు. బంటు బుచ్చమ్మ కు చదువు లేకపోయినప్పటికీ ముందుచూపుతో, ఒక ప్రగతికరమైన ఆలోచనతో తన కుటుంబ సభ్యులకు చెప్పి వైద్య విద్యార్థుల పరిశోధనలకు తన భౌతిక కాయాన్ని అందించేలా చేయడం సమాజంలో మార్పుకు సంకేతం అన్నారు. దేశవ్యాప్తంగా మెడికల్ కళాశాలలో పరిశోధన కోసం మృతదేహాల కొరత ఉందని, మానవత్వంతో, చైతన్య స్ఫూర్తితో, ప్రగతికరమైన భావాలతో ఆలోచించేవారు మెడికల్ కళాశాలలకు మృతదేహాలు అందించి మరణానంతరం కూడా తమ శరీరం ఉపయోగపడాలనుకోవటం ప్రశంసించదగ్గ విషయం అన్నారు. తాను, తన భర్త సైదులు చదువుకోకపోయినప్పటికీ తమ కొడుకును డాక్టరేట్ తో పాటు గోల్డ్ మెడల్ సాధించేలా చదివించడం వారి కష్టానికి సార్థకత లభించింది అన్నారు. ఇంకా జగదీశ్ రెడ్డి వెంట బీ ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, లింగమంతుల గట్టు మాజీ చైర్మన్ మద్ది శ్రీనివాస్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, అనంతుల విజయ్, దేశోజు నాని, పర్వతం భరత్, మహంకాళి శివ, పిచ్చయ్య తదితరులు ఉన్నారు.



# సూర్యాపేట వార్త

## విద్యార్థులకు టై, బెల్ట్, బ్యాడ్జీ లు పంపిణీ

మోతె, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త)...

మోతె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దశరథ



మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్వీవీ ప్రసాద్ సహకారంతో బుధవారం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ , ఎంఈఓ గోపాల్ రావు, శోభా భాయ్ చేతుల మీదుగా విద్యార్థులకు టై, బెల్ట్, బ్యాడ్జీల పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఎంఈఓ గోపాలరావు మాట్లాడుతూ దశరథ ఫౌండేషన్ సేవలు అభినందనీయం అని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీ కామేశ్వరి, ఆనంద్ కిషోర్, సిహెచ్. ఉపారాణి, ఉప్యా నాయక్, లక్పతి నాయక్, గురు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

నూతనకల్.. సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త)..

మండల కేంద్రంలోని రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రజక సంఘం జిల్లా అధ్యక్షుడు వీరమల్ల వెంకన్న మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన బహుజన బతుకమ్మ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మని వారి ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ట్యాంక్ బండ పైన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు



చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వీరమల్ల మల్లయ్య శీను ఉప్పలయ్య నెల్లుట్ల మహేష్ వంశీ యాదగిరి వెంకటేష్ మహేష్ నరసయ్య లింగయ్య రాము భాను తదితరులు పాల్గొన్నారు

## వీరనారి చాకలిఐలమ్మ పోరాటం అజరామరం

తుంగతుర్తి. సెప్టెంబర్ 10. ప్రభాతవా

భూమికోసం. భుక్తి కోసం. వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన రైతాంగా సాయుధ పోరాటం లో పాల్గొన్న వీర నారిమణి చాకలి అవిలమ్మ అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. బుధవారం అవిలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోనిబి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించి మాట్లాడుతూ తాను కౌలుకు తీసుకొని పంట పండించుకుంటున్న సందర్భంగా దేశముఖు రామచేంద్రారెడ్డి గుండాలు అక్రమంగా తనపంటను దోచుకుంటున్న సందర్భంగా ఎర్రజెండా నాయకత్వం లో భీమిరెడ్డి నర్సిమ్మారెడ్డి నాయకత్వం లో దొరలకు వ్యతిరేఖ పోరాటం చేసి తమ హక్కులను భూమి ని దక్కించుకున్న పోరాట వీర వనిత చాకలి అవిలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు గుండగాని దుర్గయ్య,తునికి సాయిలు, గోపగాని రమేష్, మిర్యాల వెంకట్ నర్సు, చింతకుంట్ల సురేష్,సింగం లింగయ్య,గోపగాని వెంకన్న,నల్లబెల్లి వెంకటేష్, మల్లికార్జున్,వెంకటేష్,రాంబాబు ,సాయికిరణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# యాదగిరిగుట్ట,పాతగుట్టలో ప్రత్యేక తనిఖీలు

**రౌడీషీటర్ల ప్రవర్తనపై ప్రత్యేక ఆరా**
**18 బైకులు,6 ఆటోలో మద్యం బాటిళ్ల సీజ్**
**తనిఖీలకు ప్రజలు సహకరించాలి**

**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట పట్టణంలో పాతగుట్టలో రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం యాదగిరిగుట్ట ఏసీపీ శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు,యాదాద్రి ఏసీపీ నేతృత్వంలో ఐదుగురు సీఐలు,సుమారు మంది ఎస్ఐలు, ట్రాఫిక్ ఎస్ఐ దేవేందర్,నూట ఇరవై కానుస్టేబుల్ల బృందంతో సివిల్ ఏఆర్, ట్రాఫిక్, ఎస్ఓటీ, నేర, మహిళా పోలీసు అధికారులతో మూకుమ్మడి సోదాలు చేశారు.పాతగుట్ట ప్రాంతాల్లోని సుమారు 50 ఇండ్లల్లో సోదాలు నిర్వహించారు సుమారు 2 గంటల పాటు తనిఖీలు చేశారు.అనుమానం ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు.ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించారు. యువత మద్యానికి, గంజాయికీ బానిస



అవుతున్నారని ఎలాంటి సమాచారం ఉన్న 100 కీ లేదా పట్టణ సీఐ,రూరల్ సీఐ,లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.సరైన పత్రాలు చూపకుండా, సమాదానం దాటవేసిన వ్యక్తులతో పాటు అను మానిత వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఇంట్లో ఎవరెవరు ఉంటున్నారు, ఎక్కడ పనిచే స్తున్నారు తదితర వివరాలను సేకరించారు.రౌడీ షీటర్ల ప్రవర్తనపై ప్రత్యేకంగా ఆరా తీశారు.వారి జీవనం చేస్తున్న పనులపై అడిగి తెలుసుకున్నారు ఇంట్లో ఎంత మంది పిల్లలు, వృద్ధులు ఉన్నారన్న అంశాలపై క్షేత్రస్థాయి పరిశీలన చేశారు.ఇతర ఇబ్బందులపై అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఏ,సి,పి శ్రీనివాస్ నాయుడు మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు తెలుపుతూ ప్రజల్లో



మనోధైర్యాన్ని నింపి,పోలీసులు, ప్రజల మధ్య స్నేహపూర్వక వాతావరణం కలిగించేందుకే కార్డన్ సెర్చ్ నిర్వహించామని తెలిపారు యాదగిరిగుట్ట లో పవిత్రతను కాపాడేందుకు,ఇక్కడి ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకట్ట వేస్తామని చెప్పారు. సరైన పత్రాలు లేని బైకులు రూ పద్దెనమిది వేల విలువ గల అక్రమ మద్యం బాటిళ్లతో పాటు సరైన పత్రాలులేని ఆటోలు, సిలిండర్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. యాదాద్రి పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ తనిఖీల్లో యాదగిరి గుట్ట ఏసిపి శ్రీనివాస్‌నాయుడు,పట్టణ సీఐ భాస్కర్ ,రూరల్ సీఐ మాదాసు శంకర్ గౌడ్, ఎస్సై యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మార్ట్ 9 సూపర్ మార్కెట్ ను తనిఖీ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు

**ఆలేరు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:**



ఆలేరు పట్టణ కేంద్రంలోని మార్ట్ 9 సూపర్ మార్కెట్ను ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం సుమన్ కళ్యాణ్ ,గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి లు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా లైసెన్స్ లేకపోవడం గుర్తించారు సూపర్ మార్కెట్ అంతా పరిశీలించారు ప్రజలకు అమ్ముతున్న ప్యాకింగ్ చేసి నఆహార పదార్థాల పైన తయారు చేసిన తేదీ ఎక్సపీరిడ్ తేదీ లు, ఫస్సై గుర్తింపు గానీ బ్యాచ్ నెంబర్ గాని కంపెనీ పేరు గాని లేకపోవడంతో వాటిని సీజ్ చెశారు. ఎక్సపీరిడ్ అయిన పదార్థాలు హానికర టీ పొడి, చింతపండులను ప్రజల ఆరోగ్య నిమిత్తము అక్కడికక్కడే ధ్వంసం చేశారు నిర్వహణదారులను హెచ్చరిస్తూ. మార్కెట్లో అమ్ముతున్న ఆహారపదార్థాలకు సంబంధించినవి గాని ఇతరములు గాని తప్పకుండా కంపెనీ గుర్తింపు పొందినవిగాను బ్యాచి నెంబర్ ఉండేటట్లుగాను మఫంగ్ తేదీ ఎక్సపీరిడ్ తేదీ ఉండేట్లుగాను చూసుకోవాలని తెలిపారు. ఎక్సపీరిడ్ అయిన పదార్థాలను అమ్మకుండా తొలగించి వేయాలని హెచ్చరించారు. ప్రజలకు అందిస్తున్న ఆహార పదార్థాలు నాణ్యతతో కూడినవై ఉండాలని సూచనలు చేశారు ఫస్సై యాక్ట్ 2006 చట్టం ఉల్లంగించినందుకుగానునోటీసును ఇంప్రూవ్మెంట్ నోటీసు కూడా ఇచ్చారు ప్రజలకు అందిస్తున్న ఆహార పదార్థాలు శుద్ధమైనవిగాను నాణ్యమైనవి గాను ఉండేటట్లు జాగ్రత్తగా తీసుకోవాలని హెచ్చరించారు.

## పార్టీకి తీరని లోటు

**నడిగూడెం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండు పెద లింగరాజు మృతి అత్యంత బాధాకరమని, కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పందిరి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం నడిగూడెం లో జరిగిన లింగరాజు దిశదినకర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ లింగరాజు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు దున్నా శ్రీనివాస్, గడ్డం మల్లేష్ యాదవ్, బాణాల నాగరాజ్, పల్లపు శీను, కాసాని శివలింగం ,దున్నా లింగయ్య, పాతకోట్ల రాము, వల్లెపు శ్రీను,గుండు విజయరామారావు, రణబోతు శ్రీనివాస్ రెడ్డి, ఎలక రామిరెడ్డి, శ్రీరాముల శ్రీనివాస్, షేక్ రియాజ్, కాసాని శివకృష్ణ,గుండు పాపయ్య,గుంజ మురళి,నక్కాపుల్లయ్య,బిఆర్ఎస్ నాయకులు అనంతల మహేష్ గౌడ్, బొల్లం శ్రీనివాస్,దాసరి శ్రీను,మేకల గంగరాజు, మేకల వీరబాబు,సిపిఎం నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ, అనంతుల కృష్ణయ్య,మామిడి వీరబాబు,టిడిపి నాయకులు గుండు నాగేశ్వరరావు, పల్లపు నాగేశ్వరరావు, దేవరంగుల వీరన్న, బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులున్నారు .

## చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

**ఆలేరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**



చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలని రజక సంఘం అధ్యక్షుడు మామిడాల బాల మల్లేష్ అన్నారు.బుధవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శ్రీ బాపూజీ రజక సహకార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 41 వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.భూమికోసం,భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను ప్రపంచానికి చాటిన నిప్పు తునక అని, తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. దురాతనాన్ని ధిక్కరించి బహుజన దిశగారిగా నిలిచిన ఆమెను స్మరించు కోవడం ధర్మ కారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు మామిడాల సోమయ్య,కోశాధికారి మామిడాల భానుచందర్, ప్రధాన కార్యదర్శి మామిడాల అంజయ్య, కుల పెద్దలు మామిడాల మైసయ్య, బండి బాలరాజు, డైరెక్టర్లు నిమ్మల రాజయ్య, గజం సాయిలు, మామిడాల సాగర్, మాజీ సర్పంచ్‌లు అరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి, గంగుల శ్రీనివాస్,మోత్కూరి ఐలయ్య, మాజీ ఎంపీటీసీలు మామిడాల అంజయ్య, నమిలే రాజయ్య, అ ఖిలపక్ష, కుల సంఘాల నాయకులు రఘుపతి రెడ్డి,గడ్డం నాగరాజు,బైరీ రమేష్,గడ్డం సిద్దులు,మామిడాల అశోక్, నిల మురళి, తెరల నర్సింహులు, మామిడాల కిరణ్,మామిడాల విఠల్,మామిడాల సోమరాజు,చడ రాజు, అమ్మగారి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## కాళోజీ జయంతి ఉత్సవాలు

**కోదాడ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**



స్థానిక కె.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో బుధవారం కాళోజీ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కవి సరికొండ నరసింహారాజు హాజరై మాట్లాడుతూ విద్యార్థుల్లో కష్టపడే తత్వం ఉండాలని, దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లో ఉందన్నారు.కాళోజీ జాతి మొత్తం గర్వించదగ్గ మహనీయుడని కొనియాడారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.హదాసరాణి మాట్లాడుతూ తన కవిత్వం ద్వారా కాళోజీ ప్రజలను చైతన్య వంతం చేశాడని,తెలంగాణ భాష ,మాండలికం, సంస్కృతులను చాటిన ప్రజాకవి కాళోజీ అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డా.చందా అప్పారావు మాట్లాడుతూ ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ళకు కదలిక అని కాళోజీ గొప్పతనాన్ని గుర్తు చేశారు. కాళోజీ జయంతి సందర్భంగా విద్యార్థుల కు ఉపన్యాస,వక్తృత్వ పోటీల్లో విజేతలకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల తెలుగు శాఖ అధ్యాపకులు డా. శ్రీలత, డా.నందిగామ నిర్మలకుమారి, కళాశాల పిజికల్ డైరెక్టర్ ఫ్రాన్సిస్, అధ్యాపకులు జి.సైదులు, మల్లయ్య, సైదమ్మ, శ్రీలక్ష్మి ,డా.సునంద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు కలెక్టర్ సన్మానం

**మునగాల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**



జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా మండలం నుండిజగన్నాధపురం యూపీఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు వక్క వంతల .భరత్ బాబు బరాకత్ గూడెం మండల పరిషత్ ప్రాథ మిక పాఠశాల ఉపాధ్యాయుడు నర్సిరెడ్డి, మునగాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బూర సైదయ్య గౌడ్ ను బుధవారం కలెక్టరేట్ కార్యాలయం నందు నిర్వహించిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానోత్సవంలో కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్ చేతుల మీదుగా మెమొంటోతో ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీతలు వక్క వంతుల భరత్, నర్సిరెడ్డి, సైదయ్య గౌడ్ లు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులుగా నేడు అవార్డు అందుకోవటం చాలా సంతోషంగా ఉంద న్నారు. ఈ అవార్డుతో తమపైన బాధ్యత ఇంకా పెరిగిందని, గ్రామీణ స్థాయి లో పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వ విద్యా అందించేందుకు తాము శక్తి వంచన లేకుండా కృషి చేస్తామ న్నారు, అనంతరం స్థానిక ఎంఈఓ పి వెంకటేశ్వర్లు మరియు మండలంలోని పలు ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, పలువురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను అభినందించారు .

## సాయుధ పోరాట నిప్పురవ్వ ఐలమ్మ

**తుర్కపల్లి, సెప్టెంబర్ 10 ,ప్రభాతవార్త:**

తెలంగాణ సాయుధ పోరాట నిప్పురవ్వ చాకలి ఐలమ్మ అని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొక్కొండ లింగయ్య, తూటి వెంకటేశం, ఆవుల కలమ్మ, సోముల మల్లేష్ ,వల్లపు కనకయ్య, భీమిలి, అస్లీ పాల్గొన్నారు.

## మండల జిల్లా పరిషత్ ఓటర్ జాబితా విడుదల

*నిడమనూరు ప్రభాతవా సెప్టెంబర్10*

మండల జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గాల ఓటర్ల జాబితాను విడుదల చేసినట్లు ఎంపీడీవో భువనగిరి రమేష్ తెలిపారు. రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మండలంలోని13 మండల పరిషత్ ఒక జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గానికి చెందిన ఓటర్ల జాబితాను విడుదల చేసినట్లు తెలిపారు.1.1134 పురుషులు, 11 58 స్త్రీలు మొత్తం 22 92,2. ఎర్రబెల్లి 17 30 పురుషులు 17 49 స్త్రీలు మొత్తం,3479,.3. ఊట్కూరు పురుషులు1123, స్త్రీలు, 12 52, మొత్తం 23 75, 4. ముప్పారం, పురుషులు 1201, స్త్రీలు 1224, మొత్తం2425,5. నిడమనూరు 1, పురుషులు1324, స్త్రీలు, 14:50 మొత్తం 27 74, 6. నిడమనూరు 2, పురుషులు 1250, స్త్రీలు1296, మొత్తం2546,7. వేంపాడు పురుషులు1082 స్త్రీలు 1124, మొత్తం2206,8. ముకుందాపురం, పురుషులు 16 24, స్త్రీలు 1738, మొత్తం3368,9, వల్లభాపురం, పురుషులు 14 60, స్త్రీలు 15,22 మొత్తం2982,10, పురుషులు1113, స్త్రీలు,1194 మొత్తం2308,11, రాజన్న గూడెం, పురుషులు, 1818, స్త్రీలు,2021, మొత్తం3839, 12, బంకాపురం, పురుషులు1317, స్త్రీలు1348, మొత్తం2665,13 నారమ్మ గూడెం పురుషులు1340 స్త్రీలు 1501 మొత్తం2841 నిడమనూరు మండలంలో పురుషులు17516, స్త్రీలు 18577, మండలంలో మొత్తం ఓటర్లు36వేల 94 ఓటర్లు లిస్ట్ లో ఉన్నట్లు తెలిపారు.

# చిరుధాన్యాలతో ప్రయోజనాలు

*గరిడేపల్లి, సెప్టెంబర్10, ప్రభాతవార్త*

తద్వారా ప్రతి ఒక్కరు ఆహారపు అలవాట్లను మార్చుకునే అవకాశం కలిగిందని తెలిపారు. చిరుధాన్యాలు అంటే జొన్నలు, సజ్జలు, రాగులు, కొర్రలు తదితర వాటిని వినియోగించుకోవడం ద్వారా ప్రతి కుటుంబం సమతుల్యమైన పోషక విలువలు పొంది ఆరోగ్యవంతంగా నిలుస్తుందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో సమాజంలో విపరీతంగా రసాయనిక మందులను వినియోగించడంతో ఆహార ఉత్పత్తుల్లో నాణ్యత కోల్పోవడమే కాక విషపూరితమైన అవశేషాలు ఉంటాయని సాంకేతికమైన పరిజ్ఞానంతో శాస్త్రవేత్తలు రుజువు చేసిన సంఘటనలు కూడా ఉన్నాయని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు చిరుధాన్యాల ఉత్పత్తులు వాడకం పెరగాలని ఆయన సూచించారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త సుగంధి మాట్లాడుతూ చిరుధాన్యాలైన రాగులు జొన్నలు, సజ్జలు, కొర్రలు తదితర వాటితో అనేక రకాల విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేయవచ్చని తెలిపారు.



ఎన్నో పోషక విలువలు కలిగిన ఈ చిరుధాన్యాల ద్వారా బిస్కెట్స్, కేక్, లడ్డు, మురుకులు తదితర వాటిని తయారు చేయవచ్చని తెలిపారు. చిరుధాన్యాలతో తయారు చేసే ఉత్పత్తుల విధానంపై ఆమె వివరించారు. కార్యక్రమంలో కె వి కె శాస్త్రవేత్తలు ఏ కిరణ్, సిహెచ్ నరేష్, డి ఆదర్శ్, పి అక్షి త్, గరిడేపల్లి, సూర్యాపేటకు చెందిన 42 మంది మహిళలు, యువతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంకష్ట హర చతుర్థి అర్చనలు, అభిషేకములు

*మేళ్లచెరువు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*



స్తానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభు లింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీగోదా భూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవిజయగణపతి ఆలయంలోబుధవారసంకష్ట హరచతుర్థి అభిషేకములు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, ఆరాధ నలు అత్యంత ఘనంగా జరిగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

*మేళ్లచెరువు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*



స్థానిక ఐడియల్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రోహిణి, కీర్తన, కీర్తికలు అండర్ 17 కబడ్డీ పోటీలలో మండల స్థాయిలో గెలుపొంది తదుపరి డివిజన్ స్థాయిలో గెలుపొంది తదుపరి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సముద్రాల రమణకుమార్, ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మితోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యూరియా వెంటనే సరఫరా చేయాలి

*మేళ్లచెరువు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*





మండల సిపిఎం శాఖ, మరియు రైతుసంఘాల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో యూరియా కోసం నిరసనలు, ధర్నా కార్య క్రమాలను నిర్వహించారు. రైతులకు వెంటనే యూరియా సరఫరా చేయాలని కోరుతూ తహసిల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మ ండల కార్యదర్శి వట్టెపు సైదులు,శంకర్,బత్తుల,గుండు సైదులు,స్వామి,అశోక్,వెంకట్,నరేష్,కోటమ్మ,పద్మ,నిర్మల,శివాజీ,శ్రీరాం,మ స్తాన్,పిచ్చమ్మతోపాటు భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## తుది ఓటర్ల జాబితాలు ప్రచురుణ



*మేళ్లచెరువు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిటిసిల, జడ్పీటిసిల తుది ఓటర్ల జాబితాలను బహిరంగ ప్రచురణ చేశారు. తదుపరి మండలంలోని 16 గ్రామ పంచాయితీలలో ఓటర్ల జాబితాలను బహిరంగ ప్రచురణ చేశారు. ఈ కార్యక్రమాలలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ,ఎంపివో కుడుముల జగదీష్‌కుమార్,మహ్మద్ అబ్దుల్ ఫరీద్,ఆకాశపు పవన్‌కుమార్, షేక్ మోసిన్,పందిళ్లపల్లి గురవారెడ్డి,కొత్త ఉపేందర్,కనిశెట్టి నాగేంద్రబాబు,షే ఖ్ రషీద్,బండి రామకృష్ణ,బోనోతు సునిత,కాంపాటి వెంకటేశ్వర్లు, దొంతగాని శ్యాంకుమార్,గోరుగంటి దీప్తి,చక్కెర రాజశేఖర్‌రెడ్డి,మహ్మద్ అబ్దుల్ సుభానీ,గోపిశెట్టి చంద్రకళ,షేక్ ఇమ్రాన్ అతీఫ్,షేక్ అబ్దుల్ రహమాన్,చక్రవర్తి,ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ పరిశీలించిన తహసిల్దార్

*గరిడేపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :*



గరిడేపల్లిలో యూరియా పంపిణీ ప్రక్రియను మండల తహసి ల్దార్ బండా కవిత బుధ వారం పరిశీలించారు. యూరి యా కోసం రైతులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఆమె దృష్టికి రావడంతో మండలం లోని సహకార సంఘాల ద్వారా పంపిణీ చేస్తున్న యూరియా పై ఆమె ఆరా తీశారు. ఈ సందర్భంగా గరిడేపల్లిలోని సర్వారం ప్రాథమిక సహకార సంఘం ద్వారా పంపిణీ చేస్తున్న యూరియా నిల్వలు ఉన్న గోదామును ఆమె పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా యూరియాను సరఫరా చేయాలని ఆమె సహకార సంఘం అధికారులను ఆదేశించారు. రైతులు ఎక్కువసేపు క్యూ లైన్ లో నిలబడకుండా యూరియా పంపిణీ విషయంలో అవసరమైన ప్రణాళికను అమలు చేయాలని ఆమె కోరారు. ఆమె వెంట ఆర్ ఐ ప్రవీణ్, గరిడేపల్లి ఎస్ఐ చలి కంటి నరేష్ ఉన్నారు.

## దివంగత అప్పారావు నేత్రాల దానం

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :*



వాసవి క్లబ్,వాసవి వనితా క్లబ్ లెజెండ్ ల ఆధ్వర్యం లో బుధ వారం మరణించిన గెల్లి అప్పా రావు నేత్రాలను దానం చేశారు. మున్సిపల్ చైర్మన్ అర్చన రవి అనుముతి తో నేత్రాలను మిర్యాలగూడకు చెందిన డైమండ్ నేత్ర నిధి డాక్టర్ రమేష్ సేకరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాల పాటి పాపారావు ప్రధాన కార్య దర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు వాసవి వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షులు పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు జెడ్ సి ఉప్పల రామ్ నరేష్ ఊరే వెంకయ్య ఓరుగంటి నాగేశ్వరరావు కాలంగి చిన నరసింరావు గజ్జి ప్రభాకర్, పోలిశెట్టి లక్ష్మీ ్మ నరసింహారావు గెల్లి రంగారావు, విద్యాసాగర్ బోనాల సాగర్, మట్టపల్లి వెంకటనారాయణ, కొత్త శ్రీనివాసరావు కనుమర్ల పూడి మురళి, మట్టపల్లి శ్రీమన్నారాయణ, బూరు గు శ్రీనివాసరావు పెండ్యాల నాని ఆత్తులూరి నరసిం హారావు తన్నీరు మల్లికా ర్జున రావు నూనె యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి



*హుజూర్ నగర్ రూరల్, సెప్టెంబర్10,ప్రభాత వార్త*

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలుచాకలి ఐలమ్మ 40 వ వర్ధంతిని మండల పరిధిలోని వేపలసింగారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శిరీష కొండారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటంలో భాగంగా అన్యాయానికి వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడిన చాకలి ఐలమ్మ పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని,ఆమె త్యాగాలు, పోరాట స్ఫూర్తి భావితరానికి ఆదర్శమన్నారు. గతంలో సమాజంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో వాటి నుంచి బయటికి రావటానికి మహనీయులు ఐలమ్మ ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేశారని సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు నేరకంటి వెంకటేశ్వర్లు, కుందూరు చిన్న కోటిరెడ్డి ,పెద్దారపు చిన్న శంకర్, రేగళ్ల శ్రీను ,ఉల్లిందల వెంకటేశ్వర్లు, తాళ్లూరు శ్రీను, గవాస్కర్ ,వెంకటేశ్వర్లు,వెంకట్ నారాయణ, బిక్షం, రాజా ,మోలాలి తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరాలకు ఆదర్శం



*హుజూర్ నగర్ సెప్టెంబర్ 10*

నాటి తెలంగాణ ప్రాంతంలో భూమికోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన దీర వనిత వీరనారి చాకలి ఐలమ్మ, ఆమె పోరాటం నేటి మహిళా,యువతకు ఆదర్శ ప్రాయమని పట్టణ రజక సంఘం, లాండ్రీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఇందిరాల నరసింహారావు, ఇందిరాల రాంబాబు, అలవాల ఉపేందర్ లు అన్నారు. బుధవారం తెలంగాణ సాయుధ పోరాట యోధు రాలు చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద ఐలమ్మ చిత్ర పటానికి రజక సంఘం సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న ఐలమ్మ స్ఫూర్తి ని త్యాగాన్ని మరిచారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఐలమ్మ వర్ధంతి వేడుకలను అధికారికం గా నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మం లో శ్రీనివాస్,అంజి, శ్రీనివా స్, నరసింహరావు, పిచ్చ య్య, నరసింహరావు,సైదులు,కోటయ్య, బ్రహ్మం, సాయిబాబా, తిరపయ్య, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలి

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :*



ఈనెల 14 న హుజూర్ నగర్ పట్టణం లో నిర్వహించే తెలంగాణ సాయుధ పోరాట వారోత్స వాల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా రైతు సంఘం కార్యదర్శి కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు లు అన్నారు. బుధవారం హుజూర్ నగర్ సిపిఐ కార్యాల యంలో జరిగిన సిపిఐ పట్టణ కౌన్సిల్ సమావేశం లో వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్స వాలను సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నామని అందులో భాగంగా హుజూర్ నగర్ లో తెలంగాణ సాయుధ పోరాట వారోత్స వాల ర్యాలీ నిర్వహించి అమరులకు నివా ళులు అర్పిస్తామన్నారు. నాడు తెలంగాణలో దొరల భూస్వా ముల దోపిడి, దురాహంకార, అమానుష పాలనపై పోరాడిన సాయిధ పోరాట యోధుల ప్రాణాల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమించాలని కోరారు.ప్రతి ఒక్కరూ తెలంగాణ సాయుధ పోరాట వారోత్స వాల్లో పాల్గొని విజయవంతం చేయాల న్నారు. ఈ సమావేశంలో నాయ కులు సోమగాని కృష్ణ, జడ వెంక న్న, దొంతగాని సత్యనారాయణ, ఇందిరాల వెంకటేశ్వర్లు,యల్లా వుల రమేష్, జడ శ్రీనివాస్ యల్లావుల ఉమా, చేన్నగాని సైదులు, చక్రాల స్టాలిన్, చక్రాల వెంకన్న, రమేష్, కృష్ణా రెడ్డి,స్వామి, ప్రసాద్, మల్లయ్య రమణ పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

*గరిడేపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :*



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఇరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని గరిడేపల్లి లో బుధవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ కీలక పాత్ర పోషించింది అన్నారు. సంస్థానంలో దొరల దేశ్ముఖులు పెత్తందారులు, నిజాం కు పన్నులు కడుతూ గ్రామాలపై అధికారం చలాయించిన వారి రాచరిక పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి సామాన్య ప్రజలు చైతన్యం రగిలించిన ఘనత ఐలమ్మకే దక్కుతుందన్నారు. వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో ఐలమ్మ చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. ఆమె త్యాగం చిరస్మరణీయమని చాకలి ఐలమ్మ స్ఫూర్తిని, పోరాటాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి యువత ముందుకు సాగాలని వారు కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ మాజీ హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ బండ్ల నర్సిరెడ్డి, ఏఐటీయూసీ నాయకులు త్రిపురం సుధాకర్ రెడ్డి, వాసవి క్లబ్ అధ్యక్షులు గెల్లి సతీష్ కుమార్, నాయకులు ఎడవెల్లి రామకృష్ణ, చిక్కుళ్ళ పిచ్చయ్య, ఎడవల్లి వీరస్వామి, రామకృష్ణ, ఎల్లుట్ల వీరయ్య వెంకన్న, అంజమ్మ, సాయమ్మ, నరసమ్మ, సిహెచ్ నాగార్జున్, అంజయ్య, వినోద్, పుల్లయ్య, వీరబాబు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు సమాజంలో మార్పు తెచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

*సూర్యాపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:*

ప్రభుత్వ ఉద్యోగులు సమాజంలో మార్పు తెచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి తదుపరి జిల్లా,రాష్ట్రం,దేశ అభివృద్ధి చెందుతాయని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రైతాంగ పోరాటంలో భాగంగా, అన్యాయానికి వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడి చాకలి ఐలమ్మ పోరాటం చరిత్రలో నిలబడిపోతుందనిఆమె త్యాగాలు, పోరాట స్ఫూర్తి భావితరానికి దిశానిర్దేశం చేస్తాయని అన్నారు. గతంలో సమాజంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో వాటి నుంచి బయటికి రావటానికి మహనీయులు ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేశారని అట్టి విషయాలు భావితరాలకు తెలియజేయాలని ఈ సందర్భంగా సూచించారు. డి బి సి డి ఓ నరసింహారావు, డిపిఒ యాదగిరి ,డీఎస్ డి డివో దయానందరాణి, టీఎన్జీవో సెక్రటరీ దున్న శ్యామ్, బీసీ సంఘం నాయకులు చల్ల మల్ల నరసింహ,బంటు కృష్ణ,మల్లికార్జున్ వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య,పద్మ, శ్రీదేవి, ఎంఆర్పిఎస్ నాయకులు చిన్న శ్రీరాములు, అధికారులు, సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



## న్యాయవాదులపై వరుస దాడుల కు నిరసనగా విధుల బహిష్కంరణ

*హుజూర్ నగర్ క్రైమ్ ,సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :*

దేశవ్యాప్తంగా న్యాయవాదులపై జరుగుతున్న వరస దాడులను నిరసిస్తూ హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం న్యాయ వాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ ఖమ్మం, ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ల సభ్యులైన మొహమ్మద్ జహీర్ , ఇజ్జగిరి మనోజ్ లపై దుండగులు భౌతిక దాడికి పాల్పడి గాయపరచటాన్ని తీవ్రంగా ఖండించారు. న్యాయవాదుల రక్షణ చట్ట ఏర్పాటు డిమాండు ను గత కొంత కాలంగా న్యాయవాదులు ప్రభుత్వం ముందు ఉంచినప్పటికీ ప్రభుత్వం మౌనంగా ఉండడం దారుణ విషయం అన్నారు. ఇకనైనా ప్రభుత్వం మేలు కొని న్యాయవాద రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. న్యాయవాదులపై దాడులను ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని వారు పిలుపునిచ్చారు. న్యాయవాదులపై దాడులకు పాల్పడుతున్న దుండగులపై పోలీసులు కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి చనగాని యాదగిరి, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, న్యాయవాదులు మాధవరెడ్డి, నట్టే సత్యనారాయణ, ఉప్పల గోపాల కృష్ణమూర్తి, గొల్లగోపు నవీన్, కుక్కడపు నరసింహారావు, వట్టికూటి అంజయ్య, శంకర్ నాయక్, శ్రీను నాయక్, నాగరాజు నాయక్, పాలేటి శ్రీనివాసరావు, చిట్టిపోతుల రమేష్, ఉదారి యాదగిరి, చక్రాల వెంకటేశ్వర్లు, పెండెం సాయిరాం గౌడ్, పచ్చిపాల గురుమూర్తి, రామలక్ష్మారెడ్డి, రమణారెడ్డి, జుట్టుకొండ సత్యనారాయణ, రామారావు, అదవి రాముడు, కొట్టు సురేష్,పిడమర్తి చంద్రయ్య పాల్గొన్నారు.



## మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనం ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు

*భువనగిరి, సెప్టెంబర్ 10 ప్రభాతవా*

జిల్లా కలెక్టర్ హనుమంతరావు బుధవారం భువనగిరి మండలం అనంతారం గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఆకస్మికంగా పరిశీలించారు.టీచర్లు రెగ్యులర్గా విధుల్లో పాల్గొంటున్నారనని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు .వంటగది పరిశీలించి పరిశుభ్రత, ఆహార నాణ్యతను తనిఖీ చేశారు.విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు.భోజనంలో కూరగా యలు తక్కువగా ఉన్నట్లు గమనించిన కలెక్టర్ వార్డెన్ వివరణ కోరగా కాం ట్రాక్టర్ సరిగా సరఫరా చేయడం లేదని తెలిసింది. దీనిపై కలెక్టర్ వెంటనే కాంట్రాక్టర్కి ఫోన్ చేసి తక్షణమే సరిపడా నాణ్యమైన కూరగాయలు అంది ంచాలని, లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.విద్యార్థుల తల్లిదం డ్రులతో కూడా కలెక్టర్ మాట్లాడి పాఠశాలలో చదువు, భోజనం ఎలా ఉంద ని తెలుసుకున్నారు. జ్వరాలు లేదా వ్యాధులు వస్తే వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం చేయాలని సూచించారు.అనంతరం అనంతారం గ్రామం లోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ సమీక్షి ంచారు.మంజూరు అయిన ఇండ్ల సంఖ్య, పనుల దశల వివరాల ను అధికారుల వద్ద నుండి అడిగితెలుసుకున్నారు.లబ్ధిదారులు ఇంటి పనులను ఆలస్యం చేయకుండా పూర్తి చేసుకోవాలని సూచించారు.హౌసింగ్ ఏఈలు పనులు పూర్తవగానే ఫోటో క్యాప్చర్ చేసి తక్షణమే అప్లోడ్ చేయాలని ఆదేశించారు.



కార్యక్రమంలో తాసిల్దార్ దశరథ, ఎంపీడీవో గాదె జలంధర్ రెడ్డి, ఎంపీ ఓ కేదారేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా..?

### ఉంటే వెంటనే పరిష్కరించండి ..

### భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

*వలిగొండ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :*

మండలంలోని గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల, స్పెషల్ ఆఫీసర్స్ ల, నూతనంగా నియమితులైన గ్రామ పాలన అధికారుల తో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామాలలో కరెంటు సమస్య, మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. గ్రామాలలో మౌలిక వసతులను గుర్తించి నివేదిక తయారుచేసి అధికారులకు ఇవ్వాలని సూచించారు. ఈ



## ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా జిల్లా స్థాయి అవార్డు పొందిన కాకుమాను వెంకటరెడ్డి

*మేళ్లచెరువు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త*

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాకుమాను




వెంకటరెడ్డి మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్, ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు షేక్ రహనాబేగంలు




బుధవారం జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి చేతుల మీదుగా జిల్లా స్థాయి ఉత్తమ అవా ర్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన, అన్ని పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మాజీ ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్కూల్ కమిటీ సభ్యులు అనేక మంది గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేసి అభినందనలను,శుభాకా ంక్షలు తెలియజేశారు.

## 108 వాహనమే ప్రసవ వాహనమాయె....

### దారి మధ్యలోనే పండంటి మగ బిడ్డకు జననం...

*బొమ్మలరామారం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :*



యాక్సిడెంట్లో ఆపదలో ముందుండే 108 వాహనం పేద ప్రజలకు ప్రభుత్వం అందించే గొప్ప సహకారం అలాంటి వాహనంలో బుధవారం మండలంలోని చీకటి మామిడి గ్రామానికి చెందిన మేరీకి 9 నెలలు ఉండడంతో పురిటి నొప్పులు అధికం కాగా 108 కి సమాచారం ఇవ్వగా బొమ్మలరామారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకు వెళ్తున్న సమయంలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో కాన్పు చేయాలని గమనించి ఈఎంటి రాకేష్ అంబులెన్స్ లోనే ప్రసవం చేయడం జరిగింది మేరీ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది తల్లి పుట్టిన బిడ్డ క్షేమంగా ఉన్నారని వారికి మెరుగైన వైద్యం కోసం మండల కేంద్రంలోని పిహెచ్సికి తరలించినట్లు వారు తెలిపారు ఆపదలో ఉన్న నిండు గర్భిణికి పురుడు పోయడం గొప్ప విషయమని మండల ప్రజలు అంటున్నారు..

## సతివియోగ బాధలలో ఉన్న రాష్ట్రముదిరాజ్ నాయకున్ని పరామర్శించిన అర్వపల్లి నాయకులు

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్10:(ప్రభాతవార్త )*

అర్వపల్లి కాంగ్రెస్ జిల్లా నాయకులు భైరబోయిన మహారాజ్ మరియు మార్కెట్ డైరెక్టర్ బి సైదులుగార్ల సోదరి రాష్ట్ర ముదిరాజ్ నాయకులు ఈదుల యాదగిరి సతీమణి వియోగ బాధలో వున్న వారిని అర్వపల్లి నాయకులు పరామర్శించి ఆమెకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అర్వపల్లి మాజీ ఎంపీటీసీ కనుకు శ్రీను మాజీ మూసి చైర్మన్ ఆలువాల వెంకట స్వామి ముదిరాజ్ ముదిరాజ్ జిల్లా నాయకులులింగంపల్లి సైదులు దాసరి ఉషయ్య,మామిడి శ్రీను, మండల కాంగ్రెస్ నాయకులు వనం రమేష్ నేత, కొమరి నరేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు

## వెలుగు పల్లి లో అనుమతి లేకుండా నడుస్తున్న క్లినిక్ సీజ్

తుంగతుర్తి . సెప్టెంబర్ 10. ప్రభాత వా

అనుమతులు లేకుండా నడిపిస్తున్న క్లినిక్ ను జిల్లా వైద్యాధికారులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి సీజ్ చేశారు. మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలోఎలాంటి అనుమతులు లేకుండా సర్గం సంపత్




కుమార్ శ్రీ సంజీవని మెడికల్ అండ్ జనరల్ స్టోర్ నడిపిస్తున్నట్లు తమకు సమాచారం రావడంతో తనిఖీ నిర్వహించామనీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ జయ మనోరి ,డాక్టర్ జి చంద్రశేఖర్ తెలిపారు. సంపత్ కుమార్ తమ అర్హతకు మించి ఇంజక్షన్లు గ్లూకోజులు రోగులకు అందిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు అనధికారికంగా చికిత్స చేయడం నేరమని అన్నారు రిజిస్టర్లను రిఫరల్ స్లిప్పులను స్వాధీనం చేసుకొని క్లినిక్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. ఎవరైనా అనుమతులు లేకుండా వైద్యసేవలు అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అమ్మతులు లేకుండా నడిపిస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎంహెచ్ఎన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాజియా తబాస్సుం ,జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆశ్రిత తదితరులు పాల్గొన్నారు.

## యూరియ కొరకు రైతుల చెప్పులు క్యూలో

జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్10:(ప్రభాత వార్త)



అర్వపల్లి గ్రామంలో జాజిరెడ్డిగూడెం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము ముందు రైతులు బుధవారం యూరియ కోసం తెల్లవారుజాము నుండే చెప్పులు లైన్లో ఉంచి పడిగాపులు కాశారు ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ వెయ్యి మందికి ఒక లారీ లోడ్ యూరియ వస్తే ఎట్లా సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా సరిపడా యూరియ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్10:(ప్రభాతవార్త )

జాజిరెడ్డిగూడెంలో రజక సంఘము ఆధ్వర్యంలోతెలంగాణ సాయుధ పోరాటంలోతెగువచూపి భూస్వాముల బానిసత్వంనుంచి విముక్తి కల్పించిన చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాజిరెడ్డిగూడెం జంక్షన్లో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారుఈ కార్యక్రమం లో ఆంజనేయులు, తాడూరి యాదగిరి,మురళి, భద్రయ్య, సత్యనారాయణ, ఉపేందర్ మరియు వివిధ పార్టీల నాయకులు కూర శంకర్, వల్లాల సత్యనారాయణ, బింగి రమేష్, కృష్ణమూర్తి, శిగ శ్రీనివాస్, నర్సింగ హరీష్, శ్రీకాంత్ పాల్గొన్నారు



## అర్వపల్లి దర్గా ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం

జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్10:(ప్రభాతవార్త )



జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి ఖాజా నసీరుద్దీన్ బాబా మసీద్ ఆవరణలో కమ్యూనిటీ ప్లాంటేషన్ కార్యక్రమంలోజిల్లా మైనారిటీ యస్. సి కార్పొరేషన్ ఇడి శ్రీనివాస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా 2500 మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలోఎంపీడీఓ గోపి టీఏ దీపిక, పియన్ నవీన్,యఫ్ఏ మల్లయ్య పాల్గొన్నారు

## తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి.

**సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు విజ్ఞప్తి...**

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:

నేటి నుంచి ప్రారంభమగు తెలంగాణ సాయుధ పోరాటాల వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు సిపిఐ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో కామ్రేడ్ ధర్మ బిక్షంభవన్ లో దంతాల రాంబాబు అధ్యక్షతన జరిగిన పార్టీ పట్టణ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రసంగిస్తూ ఎలాంటి స్వార్థానికి తావివ్వకుండా, ప్రజా సంక్షేమ




కోసమే తమ జీవితాలను అంకితం చేసిన నాటి తెలంగాణ సాయుధ పోరాట అమర వీరుల జీవిత చరిత్రను నేటి తరానికి అందించాలని అందుకు అందరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఇటీవల కాలంలో జీఎస్టీ తగ్గించామని గొప్పలు చెప్పుతున్న కేంద్ర ప్రభుత్వ తన నిజ స్వరూపాన్ని ప్రజలకు వివరించాలని బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జీఎస్టీ స్లాబులు తగ్గించారని ఒకే దేశం, ఒకే ప్రజ, ఒకే పన్ను అనే ప్రగల్భాలు పలికే ఎన్ డి ఏ ప్రభుత్వ అధినేతలు జీఎస్టీ తీసుకువచ్చి ప్రజల పైన భారం మోపి అన్ని రకాల నిత్య జీవితాసర వస్తువులు ధరలు పెంచినది బిజెపి ప్రభుత్వమే నని ఇప్పుడు పెంచిన జీఎస్టీ భారాన్ని తగ్గించి ఏదో దేశాన్ని ఉద్ధరిస్తున్నట్లుగా ఫోజులు పెడుతున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాటాల వార్షికోత్సవాలు గ్రామ గ్రామాన, మండల పట్టణలలో ఈ నెల 17 వరకు జరుపుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ తెలంగాణ సాయుధ పోరాటాల వార్షికోత్సవాలు కామ్రేడ్ బొమ్మ గాని ధర్మ బిక్షం చౌక్ ఆయన విగ్రహం దగ్గర ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతాయని పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్న విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, పట్టణ కౌన్సిల్ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్ కుమార్ , రేగటి లింగయ్య, దీకొండ శ్రీనివాస్, ఎండి పాషా, ఎడెల శ్రీకాంత్, దంతాల పద్మ రేఖ, దేశ గాని హేమలత, పొదిల వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో భూ పోరాటాలు చేద్దాం.

**కొత్తపల్లి రేణుక సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి.**

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:

చాకలి ఐలమ్మ స్ఫూర్తితో భూ పోరాటాలు చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు. భూమి,భుక్తి,విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ చిట్యాల (చాకలి) ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడ కుడ లెనిన్ నగర్ లో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి



రేణుక మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం ఎర్ర జెండా పట్టి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కొంగు నడుముకు చుట్టి,రోకలిగొండ చేతబట్టి తన భూమిని కాపాడుకునేందుకు కమ్యూనిస్టుల సాయంతో విసునూరు దొర రామచంద్రారెడ్డిని ఆయన అనుచరులని ఉరికించుకుంటూ కొట్టిన వీర నారీమణి చిట్యాల ఐలమ్మ అని అన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని సూర్యాపేట జిల్లాలో కొనసాగిస్తూ ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను వెలికితీసి నిరుపేదలకు సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పాతి పంచుతామని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ భూములు మొత్తం కబ్జాకు గురయ్యాయి అని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కబ్జాకు గురైన భూములను వెలికితీసి పేదలకు పంచుతామని హామీ ఇచ్చారు కానీ ఈరోజు వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు అన్నారు.మా పోరాట ఫలితంగా కుడ కుడ 126 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో కబ్జాదారులను కలెక్టర్ గారు ఖాళీ చూపించారు అన్నారు.అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను వెలికితీసి ప్రభుత్వ అవసరాలకు లేదా పేదలకు ఉపయోగపడేలా పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి సంతోషి మాత,కోశాధికారి మోటకట్ల జయమ్మ, టియుసీఐ నాయకులు పుప్పాల అంజయ్య, గంట జలేందర్, బాలస్వామి, ఐతరాజు పద్మ,గౌరమ్మ, రహమత, మీనాక్షి , పద్మ, పర్వీన్,శ్రీదేవి, ధనలక్ష్మి , ఉపేంద్ర పాల్గొన్నారు.

## జిల్లా రెవెన్యూ ఆదనపు కలెక్టర్ గా. కొలనుపాక,సీతారామారావు .

సూర్యాపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:

నల్గొండ జిల్లాలో స్పెషల్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న,కె.సీతారామరావును రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేస్తూ సూర్యాపేట జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ మేరకు మంగళవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ జీవో ఎంఎస్ నెంబర్ 377 ను విడుదల చేస్తూ సూర్యాపేట జిల్లాలో, ఖాళీగా ఉన్న, రెవెన్యూ అదనపు కలెక్టర్ పోస్టులో కే. సీతారామారావు ను బదిలీ పై నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సీతారామారావు నల్గొండ జిల్లాలో స్పెషల్ కలెక్టర్ ఐ !! క్యాడ్ గా విధులు నిర్వహిస్తున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలి

**నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు డిమాండ్**

నేలకొండపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలని నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్య భవనం నందు స్థానిక విలేకరులతో మారిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న గ్రామాలలో గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవటం వల్లగ్రామాలలో పరిపాలన అస్తవ్యస్తమైందని అన్నారు. గ్రామ పంచాయతీకి వచ్చే నిధులు రాక గ్రామ వ్యవస్థ కుంటిపడిపోయిందని చెప్పారు. గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ పాలన ఏర్పడిన తర్వాత ఎవరికి ఏం చెప్పాలో తెలియని స్థితిలో గ్రామ ప్రజలు ఉన్నారని అన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శుల పై ఆర్థిక భారం పడడంతో అప్పుల పాలౌతున్నారని ఆయన చెప్పారు. నిధులు లేక గ్రామాలలో పారిశుధ్య కార్మికుల జీతాలు లేక, గ్రామాలలో వీధిలైట్లు కొరత, పారిశుద్ధం కొరత ఎక్కువగా ఉన్నదని అన్నారు. ఇప్పటి వరకు ఎలక్షన్స్ జరపక పోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ జరిపించి గ్రామాలలో మంచి పాలన జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన

# వత్తిడి అధిగమిస్తేనే విజయం: సీఐ రామకృష్ణా రెడ్డి

**నడిగూడెం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**

ఎస్పీ కె.నరసింహం ఆదేశాల మేరకు పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం లో భాగంగా బుధ వారం నడిగూడెం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మహిళల, విద్యార్థినిలు, బాలికల రక్షణ చట్టాలు గురించి అవగాహన కల్పించారు. మునగాల సీఐ రామ కృష్ణ రెడ్డి, ఎస్సై అజయ్ కుమార్,షి టీమ్ ఎస్సై మల్లేశం పాల్గొని మాట్లాడారు. కోదాడ షి టీమ్స్ బృందం మంచి అలవాట్ల గురించి మానసిక ధైర్యం గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మునగాల సీఐ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలోసీటు రావడం ఎంతో అదృష్టమని మంచిగా చదువుకోవాలన్నారు.చదువు చాలా విలువైనది ప్రపంచంలో చదువుతోనే విజ్ఞానం వెలుగోందుతుంది అన్నారు.విజ్ఞానాన్ని, తెలివిని పాఠశాల నేర్పిస్తుంది అని అన్నారు.బాగా చదివి ప్రయోజకులు కావాలని అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్నారు.పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని లక్ష్యం కోసం నిరంతరం కృషి చేయాలని అన్నారు. అవకాశాలు లేని రోజుల్లో మంచి విజయాలు సాదించిన వారుగొప్ప వాళ్ళు అన్నారు. వారి విజయగధాలను ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు. బాలికలు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి చేరాలని అన్నారు. సమాజంలో ఎన్నో రుగ్మతలు ఉన్నాయి వాటి నిర్మూలనకు చదువు మార్గం అన్నారు. ప్రావీణ్యం ఉన్న అంశంలో కృషి చేయాలని,ఆటలు ఆడాలని, శారీరకంగా దృఢంగా ఉండాలి అని కోరారు. భేటీ బచావో భేటీ పడావో నినాదంతో బాలికల అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని బాలికలను ఎదగనివ్వాలి అని అన్నారు.బాల్య వివాహాలు చేయవద్దు అని కోరారు.విద్యార్థులు చిన్నచిన్న సమస్యలకు ఒత్తిడికి లోనై, ఆకర్షణలకు లోనై బంగారు జీవితాన్ని భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దని ఆత్మహత్యలకు పాల్పడవద్దని కోరారు.చెడు అలవాట్లకు లోను కావద్దు అని మంచి పుస్తకాలను మంచి స్నేహితులను ఏర్పాటు చేసుకోవాలని,కష్టపడి చదివి తల్లిదండ్రులకు చదువు చెప్పిన గురువులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు.ప్రస్తుత సమాజంలో సైబర్ మోసాలు మాదకద్రవ్యాలు అతిపెద్ద సమస్యగా ఉన్నాయని వీటిపై విద్యార్థులు ఫ్రంట్ వారియర్స్ లాగా పనిచేసే పెద్దలకు అవగాహన కల్పించాలని సూచించారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే వాటికి ప్రభావితం కావొద్దు అని ఇంటర్నెట్ నుంచి జ్ఞాన సముపార్జనకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి మాట్లాడుతూ బాలికలు మానసికంగా ఎదగాలని ఈ వయస్సు లో వచ్చే సమస్యలు అధిగమించాలని అన్నారు. చదువుకుంటేనే గౌరవం మర్యాద ఉంటాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ విజయ శ్రీ, నడిగూడెం పోలీస్ స్టాఫ్ షి టీమ్ స్టాఫ్ గురుకుల పాఠశాల టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.





# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి

**మునగాల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**



తెలంగాణ రైతాంగ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమాన్నిబుధవారం రేపాల గ్రామపంచాయతీ లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పొనుగోటి రంగా మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిందని అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణిక ఐలమ్మ, భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తిందని గుర్తు చేశారు. బహుజన చైతన్యానికి, మహిళా ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పార్టీ నాయకులు సోమపంగు జానయ్య, పేరెల్లి బాబు,తుమ్మ సతీష్, ఎర్ర వెంకటేశ్వర్లు, బెజవాడ మధు,గంట వెంకటేశ్వర్లు, పేరెల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య**

**మోటకొండూర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**



ఐలమ్మ పోరాట పటిమను మహిళలందరూ ఆదర్శంగా తీసుకోని, రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య అన్నారు. బుధవా రం మండలంలోని వర్టూర్ గ్రామం లో చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలు సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆమె వర్ధంతి కార్యక్రమన్ని ఘనంగా నిర్వహి స్తున్నట్లు తెలిపారు. భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం ఆ రోజుల్లో ఆయుధాలు లేకున్నా ఒక చేత రోకలిబండతో ఒక చేత కారం పొడితో పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. పెత్తందార్లను ఎదిరించి, బానిస సంకెళ్లను తెంచడం కోసం వీరనారి ఐలమ్మ పోరాటం ఎంతో స్ఫూర్తినీస్తుంది అని అన్నారు. ఐలమ్మ పోరాట పటిమ మహి ళలకు యువతరానికి స్ఫూర్తి దాయకమని అన్నారు. ఐలమ్మ అని అన్నారు. ఐలమ్మ ను ఆదర్శంగా తీసుకొని గ్రామాలలోని మహిళలు చైతన్యమై ఐలమ్మ ఆశాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేసిందని ఐలమ్మ పోరాట పటిమ స్ఫూర్తిని మహిళలందరూ ఆదర్శంగా రాజకీ యంగా ఆర్థికంగా ఎదగాలని ఐల మ్మ వారసులుగా పేరు ముందు కు రావాలని పిలుపు నిచ్చారు. మండలంలోని వివిధ గ్రామాలలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్క రరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, అండెం సంజీవ రెడ్డి ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ ఎంపీడీఓ ఇందిర, ఎమ్మార్వో నాగ దివ్య, మల్లేష్, సుబ్రహ్మణ్యం, నవీన్, జాన్సీ కవిత స్వప్న, అధికారులు రజక సంఘం నాయకులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట నిప్పురవ్వ ఐలమ్మ

**తుర్కపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:**

తెలంగాణ సాయుధ పోరాట నిప్పురవ్వ చాకలి ఐలమ్మ అని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొక్కొండ లింగయ్య, తూటి వెంకటేశం, ఆవుల కలమ్మ, సోముల మల్లేష్ ,వల్లపు కనకయ్య, భీమిలి, అస్లీ పాల్గొన్నారు.




# వర్టూరు గ్రామంలో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు

**మోటకొండూర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**



మోటకొండూరుమండలంలోని వర్టూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయ కులు,వైయస్సార్ ఫౌండేషన్ చైర్మన్ యెల్లంల సంజీవరెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ ను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య తో కలిసి ప్రారంభించారు. వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు యెల్లంల సంజీవరెడ్డికి వర్టూరు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి,మదర్ గౌడ్,మల్లేష్, సుబ్రమణ్యం,మొర శ్రీనివాస్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా తుమ్మల మమత ఎన్నిక

**తుర్కపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా తుమ్మల మమత తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షురాలుగా జూపల్లి స్వప్న గణేష్ ఎన్నికైనారు. బుధవారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎన్నిక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధానావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు భూక్య రాజారాం నాయక్ పాల్గొన్నారు.

# న్యాయవాదులపై వరుస దాడుల కు నిరసనగా విధుల బహిష్కరణ

**హుజూర్‌నగర్ క్రైమ్ ,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త:**

దేశవ్యాప్తంగా న్యాయవాదులపై జరుగుతున్న వరస దాడులను నిరసిస్తూ హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ ఖమ్మం, ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ల సభ్యులైన మొహమ్మద్ జహీర్ , ఇజ్జగిరి మనోజ్ లపై దుండగులు భౌతిక దాడికి పాల్పడి గాయపరచటాన్ని తీవ్రంగా ఖండించారు. న్యాయవాదుల రక్షణ చట్ట ఏర్పాటు డిమాండు ను గత కొంతకాలంగా న్యాయవాదులు ప్రభుత్వం ముందు ఉంచినప్పటికీ ప్రభుత్వం మోనంగా ఉండడం దారుణ విషయం అన్నారు. ఇకనైనా ప్రభుత్వం మేలుకొని న్యాయవాద రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. న్యాయవాదులపై దాడులను ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని వారు పిలుపునిచ్చారు. న్యాయవాదులపై దాడులకు పాల్పడుతున్న దుండగులపై పోలీసులు కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి చనగాని యాదగిరి, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, న్యాయవాదులు మాధవరెడ్డి, నట్టే సత్యనారాయణ, ఉప్పల గోపాల కృష్ణమూర్తి, గొల్లగోపు నవీన్, కుక్కడపు నరసింహారావు, వట్టికూటి అంజయ్య, శంకర్ నాయక్, శ్రీను నాయక్, నాగరాజు నాయక్, పాలేటి శ్రీనివాసరావు, చిట్టిపోతుల రమేష్, ఉదారి యాదగిరి, చక్రాల వెంకటేశ్వర్లు, పెండెం సాయిరాం గౌడ్, పచ్చిపాల గురుమూర్తి, రామలక్ష్మారెడ్డి, రమణారెడ్డి, జుట్టుకొండ సత్యనారాయణ, రామారావు, అడవి రాముడు, కొట్టు సురేష్,పిడమర్తి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.